నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
గురువారం 8 జనవరి 2026
పేజీలు 8




## ఫిర్యాదులొచ్చినా మాకేంటి భయం?!

### ఇతర రాష్ట్రాల నుంచి కోళ్ల వ్యర్థాలు, కళేబరాలు

### దుర్వాసనతో ఇబ్బందులు, కొరవడిన పర్యవేక్షణ

### ఉమామహేశ్వరం కేంద్రంగా కోళ్ల వ్యర్థాలతో చేపల పెంపకం

### ఎన్ని ఫిర్యాదు చేసినా కన్నెతి చూడని అధికారులు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ప్రజా ఆరోగ్యాన్ని గాలికొదిలి ధనార్జనే ధ్యేయంగా తమ ఇష్టానుసారం కోళ్ల వ్యర్థాలుచ జంతు కళేబరాలతో చేపల పెంపకం చేస్తున్నా సంబంధిత శాఖ అధికారులు కన్నెత్తి చూడటం లేదు. ముండ్లమూరు మండలం ఉమామహేశ్వరపురంలో ఆరేళ్లుగా జరుగుతున్న తంతు ఇది. తమ్మలూరు ఉమా మహేశ్వరపురం గ్రామాల మధ్యగల చెరువుల్లో యథేచ్ఛగా కోళ్ల వ్యర్థాలతో చేపల పెంపకం చేస్తున్నారు. సుమారు 40 ఎకరాల విస్తీర్ణం చెరువులలో చేపల పెంపకం నిర్వహిస్తున్నారు. పరిసర ప్రాంతాలతో

మిగతా 6లో

# భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం

### 'రెవెన్యూ క్లినిక్'లను సద్వినియోగం చేసుకోవాలి

### 'రీ-సర్వే' పూర్తయిన గ్రామాల్లో రాజముద్రతో పాసు పుస్తకాలు పంపిణీ


### తాటాకులపాలెంలో 'మీ భూమి - మీ హక్కు'లో మంత్రి స్వామి



కొండేపి, మేజర్‌న్యూస్ : రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ క్లినిక్ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని రాష్ట్ర సాంఘిక సంక్షమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని తటాకులపాలెం గ్రామంలో నిర్వహించిన 'మీభూమి - మీ హక్కు'లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షమశాఖ మంత్రి స్వామి మాట్లాడుతూ రీ- సర్వే పూర్తయిన గ్రామాలలో ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. భూ వివాదాలు లేకుండా స్పష్టమైన భూ హక్కులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్వామి స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో పాలకులు రైతుల పాసుపుస్తకాలపై, హద్దు రాళ్లపై వ్యక్తిగత ఫోటోలను ముద్రించిదని మంత్రి చెప్పారు. కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల్లో ఉన్న క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసిన వెంటనే రైతులకు సంబంధించిన భూముల వివరాలు, హద్దులు వెంటనే తెలుసుకోవచ్చన్నారు. భూమికి సంబంధించిన వారసులకు వారి సంబంధించిన భూమి ఎక్కడ ఉందో తెలియకపోయినా స్కాన్ చేస్తే లొకేషన్ ద్వారా తమ భూమి వద్దకు వెళ్ళేలా ప్రభుత్వం సౌకర్యం కల్పించిందన్నారు. కొత్త పాసు పుస్తకాల్లో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే తహసీల్దార్లకు దరఖాస్తు చేసుకుంటే వెంటనే, వాటిని వారు పరిష్కరిస్తారన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతుల సంక్షమం కోసం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి ఏటా 20 వేల రూపాయలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మనదేనని మంత్రి స్పష్టం చేశారు. గతంలో మన ప్రభుత్వం పశువులకు మేత, విత్తనాలకి సబ్సిడీ, రైతులకు రుణాలు ఇచ్చామని, మరలా ఈ పథకాలను ప్రభుత్వం త్వరలో తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్.డి.ఓ లక్ష్మప్రసన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కళావతి, డీడీ సోషల్ వెల్ఫేర్ లక్ష్మ నాయక్, మండల తహసీల్దార్, ఎం.పి.డి.ఓ, తదితర అధికారులు, పాల్గొన్నారు.

# ప్రకాశంతో ఉంటేనే దర్శి అభివృద్ధి

- అభివృద్ధికి నిధులు కేటాయించాలి: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి.
- అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తానని సీఎం హామీ
- భోజనంపాడులో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేయాలి
- దర్శి పర్యటనకు రావాలని డిప్యూటీ సీఎంను కోరిన గొట్టిపాటి లక్ష్మీ దంపతులు
- దర్శి అభివృద్ధికి సహకారం అందిస్తా: డిప్యూటీ సీఎం
- రూ.3.4 కోట్లతో బీటీ రోడ్లకు గ్రీన్‌సిగ్నల్
- థాంక్యూ సీఎం, డిప్యూటీ సీఎం సార్: డాక్టర్ లక్ష్మి దంపతులు





దర్శి, మేజర్‌న్యూస్: దర్శిని ప్రకాశం జిల్లాలో కొనసాగించడం అభివృద్ధిలో ఒక మైలురాయి అని అందుకు సహకరించిన సీఎం చంద్రబాబుకు దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, యువ నాయకులు లలిత్‌సాగర్‌లు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం చంద్రబాబును బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. 18 నెలల కూటమి పాలనలో దర్శి ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు, పెండింగ్ ప్రాజెక్టులకు నిధుల మంజూరు తదితర అంశాలపై చర్చించారు. నియోజకవర్గ కేంద్రమైన దర్శిలో ఆర్టీసీ డిపో నిర్మాణం అవసరం ఎంతైనా ఉందని వివరించారు. అందుకు అవసరమైన నిధులు మంజూరు చేసి డిపో నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు. దీనిపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. దర్శి పట్టణంలో డిగ్రీ కాలేజీకు అవసరమైన పక్కా భవనాలు నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి పక్కా భవనాల్లో తరగతులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

దర్శి నియోజకవర్గంపై మంత్రి పవన్ కళ్యాణ్ నిధుల వర్షం కురిపించారు. రోడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాలు కల్పన తాగునీటి వసతిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరిన కొన్ని గంటల్లోనే సంబంధిత రోడ్ల మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేయడంపై ఎంతో రుణపడి ఉంటామని తెలిపారు. కోటి 14 లక్షలతో కురిచేడు మండలం పెద్దవరం నుంచి బయ్యవరం వరకు బీటి రోడ్డు, కోటి 90 లక్షలతో ముండ్లమూరు మండలం, దర్శి - అద్దంకి రోడ్డులో మెయిన్ రోడ్డు నుండి వయా బసవపురం

మిగతా 6లో




## రామాయపట్నం పోర్టు పనులు వేగవంతం చేయాలి

### ఇప్పటికే 80 శాతం మొదటి విడత నిర్మాణ పనులు పూర్తి

### పోర్టు పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

8 లో...



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం ఢిల్లీ ఎయిర్ పోర్ట్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఇతర పార్లమెంట్ సభ్యులు

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## ఉత్తమ కార్యకర్తలకు సన్మానం

చీరాల, మేజర్‌న్యూస్: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లిన ఉత్తమ కార్యకర్త అవార్డులకు ఎంపికైన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య క్యాంపు కార్యాలయంలో ఘనంగా అవార్డులు అందజేశారు. పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేసిన కార్యకర్తలను ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ, టీడీపీకి కార్యకర్తలే ప్రాణమని పార్టీ క్రమశిక్షణ, విధివిధానాలే పార్టీ బలమని అన్నారు. కార్యకర్తల కృషి వల్లే పార్టీ ప్రజల్లో విశ్వాసం పొందిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో పార్టీ ప్రతిష్ఠ మరింత పెరిగేలా ప్రతి కార్యకర్త బాధ్యతతో పనిచేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కళాపరిషత్ ఆధ్వర్యంలో నాటికల పోటీలు



యద్దనపూడి, మేజర్‌న్యూస్: ప్రతి పేదవాడికి కూడు, గుడ్డ, కల్పించి మహిళ సాధికారతకు ప్రోత్సహించి, ఎన్టీఆర్, ఆశీస్సులతో మండలంలోని అనంతవరం గ్రామంలో ఈనెల 15వ తారీకు నుండి 18 ఎన్టీఆర్ కళాపరిషత్ వారి ఆధ్వర్యంలో జరుగు నాలుగవ నాటికల పోటీల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల కళాకారులు కళాభిమానులు పాల్గొని ఈనాటిక పోటీలను జయప్రదం చేయాలని ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షుడు గుదే పాండురంగారావు కోరారు సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు ఎన్టీఆర్ మాటల స్ఫూర్తితో ఈనాటి పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటనలో తెలిపారు.



## మహా ప్రస్థానం అభివృద్ధికి విరాళం

పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరులోని మహాప్రస్థానం అభివృద్ధికి కీర్తిశేషులు తాటి నాగయ్య జ్ఞాపకార్థం మహాలక్ష్మి కన్వెన్షన్ ఏసి సంస్థల అధినేత తాటి మురళి కృష్ణ బుధవారం మహాప్రస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులకు 1లక్ష 11 వేల నూట 16 రూపాయలు విరాళం అందజేశారు. కన్నతల్లి నవ మాసాలు మోస్తుంది కానీ మాతృభూమి మనల్ని చివరకు మోస్తుందని ఈ సందర్భంగా తాటి మురళి కృష్ణ అన్నారు. మహాప్రస్థానం కమిటీ చైర్మన్ కటారి సురేంద్రబాబు, కమిటీ సభ్యులు ఒగ్గిశెట్టి శెట్టి గోవిందరాజులు, ఒగ్గిశెట్టి నరసింహ, కృష్ణం శెట్టి శ్రీనివాసరావు, మంగళగిరి కోటేశ్వరరావు తాటి మురళి కృష్ణ కి అభినందనలు తెలియజేశారు.



## దైవభక్తితో పాటు దేశభక్తి కలిగి ఉండాలి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: సమరసత సేవా ఫౌండేషన్ భట్టిప్రోలు మండల సమావేశం శ్రీ వేణు గోపాలస్వామి దేవస్థానం ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా దేవాలయ ప్రముఖ పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ధనుర్మాసం జనవరి 14వ తేదీ వరకు ఉదయాన్నే తెల్లవారు జామున మేలుకొలుపు నగర సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నగర సంకీర్తన మేలుకొలుపు ముగింపు కార్యక్రమాలు నిర్వహించుకోవాలి. 12వ తేదీ వివేకానంద జయంతి నిర్వహిస్తామన్నారు. 12వ తేదీ నుండి 26వ తేదీ వరకు భారత మాత పూజలు జరుపుకుంటూ దేశభక్తిని నింపుకుంటూ హిందూ ధర్మ రక్షణకు పాటుబడాలని పిలుపునిచ్చారు. 10వ తేదీ రెండవ శనివారం సత్సంగం నిర్వహించుకోవాలన్నారు. 15,29 తేదీలలో ఏకాదశి నగర సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ వెల్చూరి శ్రీనివాసరావు, వామన పల్లి కోటేశ్వరరావు, మాచర్ల రంగారావు, కొనసం భాస్కర వెంకటరమణ, మురుగుడు శ్రీనివాసరావు, చందులూరి నరసింహారావు, రామిశెట్టి సత్యమోహనరావు, మాచర్ల తులసి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# స్కిల్ పోటీల్లో అగ్రస్థానాలు సాధించడం జిల్లాకు గర్వకారణం: కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల

బాపట్ల జిల్లా నుండి విద్యార్థులు రాష్ట్ర స్థాయి స్కిల్ పోటీల్లో అగ్రస్థానాలు సాధించడం జిల్లాకు గర్వకారణమని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. కలెక్టరేట్ లో డిఇఓ శ్రీనివాస్ తో కలసి విద్యార్థులు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "బాపట్ల జిల్లా విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో అగ్రస్థానాలు సాధించడం జిల్లాకు గర్వకారణమని వీరి కృషి, అంకితభావం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. వృత్తి విద్య ద్వారా భవిష్యత్తులో మరిన్ని మంచి అవకాశాలు సృష్టించుకోవాలని ఆకాంక్షిస్తు విద్యార్థులను ప్రశంసించారు. డి ఈ



ఓ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొదటిసారిగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్కిల్ పోటీలు డిసెంబర్ 29 న విజయవాడలో జరిగాయన్నారు. 10 వృత్తి విభాగాల్లో నిర్వహించిన ఈ విజయాలు బాపట్ల జిల్లా విద్యారంగానికి కీర్తి తెచ్చాయని గుర్తు చేశారు. ఈ సందర్భంగా విజేతలైన కె.అక్షయ, కె.సాయి చరిష్మ, కె.ఈశ్వరమ్మ, సి హెచ్. వైష్ణవి, పి.ఉన్నవేం కటలక్ష్మి లను అభినందించారు. ఈ పోటీల్లో ప్రతి విభాగానికి మొదటి స్థానానికి రూ.25,000, రెండవ స్థానానికి రూ.15,000, మూడవ స్థానానికి రూ.10,000 నగదు బహు మతులు ప్రదానం చేశారన్నారు. ఈ పోటీల్లో బాపట్ల జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి విజేతలుగా నిలి చారన్నారు. వొకేషనల్ కోఆర్డినేటర్ వి. సత్యనారా యణ మాట్లాడుతూ వృత్తి శిక్షణ ద్వారా విద్యార్థులు ఉన్నత స్థాయిలో పోటీ పడుతున్నారు. ఈ విజ యాలు మరిన్ని ప్రోత్సాహాన్ని ఇస్తాయన్నారు. హెడ్ మాస్టర్లు, వృత్తి శిక్షకులు కూడా విద్యార్థుల కృషిని, శిక్షణను కొనియాడారు.

## గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: గ్రామ స్థాయి నుండి కార్యకర్తలు కష్టపడి వైఎస్సార్సీపీ పార్టీ ని బలోపేతం చేయాలనీ మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు. బుధవారం విశాఖపట్నం లోని వైసీపీ కేంద్రకార్యాలయంలో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జిల్లా పార్టీ అధ్యక్షుడు __ రాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల ప్రకారం రాబోయే 45 రోజుల పరిధిలో పార్టీ సంస్థాగత కమిటీల నిర్మాణ కార్యక్రమాన్ని గ్రామ, వార్డు, డివిజన్ స్థాయిలో పార్టీ కమిటీ లు పూర్తి చేయాలన్నారు. సమర్థవంతమైన నాయకుల్ని ఎన్నుకోవాలని



ఈ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రాబోయే స్థానికసంస్థల ఎన్నికల్లో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు, నాయకులకు సముచిత అవకాశాలు కలిపిస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం చేసే అరాచక పాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్, టి. విజయకుమార్, సిహెచ్ వెంకటరామయ్య ఎమ్మెల్సీ కుంభ రవి, నియోజకవర్గ సమన్వయ కర్తలు టీఎస్ దేవన్ రెడ్డి, మొల్లి అప్పారావు, మజ్జి సిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైలులో దొంగతనాలకు పాల్పడే మహిళ అరెస్టు

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల జీఆర్‌పీ స్టేషన్‌లో నమోదైన బంగారు ఆభరణాల చోరీ కేసును చీరాల జీఆర్‌పీ పోలీసులు త్వరితగతిన ఛేదించారు. నవజీవన్ ఎక్స్‌ప్రెస్ జనరల్ కంపార్ట్‌మెంట్‌లో ప్రయాణిస్తున్న చీరాల నివాసి గోలి స్వరాజ్యలక్ష్మి (60) బ్యాగ్ నుంచి సుమారు 36 గ్రాముల బంగారు నల్లపూసల గొలుసు చోరీకి గురైంది. డీఎస్పీ జి. మురళీధర్ ఆదేశాల మేరకు, ఒంగోలు రైల్వే సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.కె. మౌలా షరీఫ్ ఆధ్వర్యంలో, చీరాల జిఆర్పిఎఫ్ ఎస్ఐ సి.హెచ్. కొండయ్య దర్యాప్తు చేపట్టి సీసీ కెమెరాల ఆధారంగా దొంగతనానికి పాల్పడిన చీరాల మండలం రామనగర్ కు చెందిన నిందితురాలు చిన్నపోతుల రోజా (34) సంవత్సరాల మహిళను అరెస్ట్ చేశారు. ఆమె వద్ద నుంచి సుమారు రూ.2,16,000



విలువైనవి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును వేగంగా ఛేదించిన చీరాల జి ఆర్ పి సిబ్బంది మరియు ఆర్ పి ఎఫ్ చీరాల క్రైమ్ పార్టీని ఉన్నతాధికారులు అభినందించారు. రైలు ప్రయాణ సమయంలో ప్రయాణికులు తమ విలువైన వస్తువులపై అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కదలికలపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇన్‌స్పెక్టర్ ఎస్.కె. మౌలా షరీఫ్ సూచించారు.

## గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం





రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి గ్రామంలో ప్రజానీకానికి అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. బుధవారం మోర్లవా రిపాలెం పంచాయితీలో 36 లక్షల నిర్మిం చనున్న ఆరోగ్య సంరక్షణ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు అనంతరం 25 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారం భించి శివప్రసాద్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలను కల్పించడంలో ముందుంటున్నామన్నారు. ప్రతి గ్రామంలో అంతర్గత రహదారులు నిర్మిమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యార్లగడ్డ లక్ష్మీ సోమశేఖర్, చెరుకుపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాత ఏడుకొండలు, దండుప్రోలు పిచ్చయ్య, కేసన రామకృష్ణ, గుర్రం మురహరి రావు, డాక్టర్ పూర్ణానంద్, సోమశేఖర్, బుల్లి బాబు, టిడిపి పార్టీ నాయకులు మోర్ల అంజయ్య, మోర్ల వెంకటరమణ, ఏ ఈ చక్రవర్తి, ఈ పిఓపిఆర్డి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పవిత్రకు స్వర్ణ నంది అవార్డు

బాపట్ల, మేజర్‌న్యూస్: విశ్వ జనని ఫౌండేషన్ వారి స్వర్ణ నంది అవార్డును బాపట్ల కు చెందిన బెల్లంకొండ. పవిత్ర దక్కించుకున్నారు. బుధవారం బాపట్ల పట్టణంలోని రోటరీ కళ్యాణ మండపంలో జరిగిన విశ్వజనని ఫౌండేషన్ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో ఆమెను ఘనంగా సన్మా నించి అవార్డు ప్రదానం చేశారు. శ్రీ లక్ష్మి శ్రీనివాసం సేవ కోలాట బృందం వ్యవస్థ ద్వారా స్వచ్ఛందంగా సేవ కార్యక్ర మాలు, కోలాటాలు నిర్వహించి సేవ చేస్తున్నారు. అదే విధంగా ఆమె శిష్య బృందం తోపాటు ఆర్య వైశ్య మహిళా విభాగం, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఆమెకు సన్మానం చేశారు.




## జడ్పీ ఉన్నత పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ బహూకరణ

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండలం కొడవలివారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బత్తిన యజ్ఞేశ్వరరావు వాటర్ ప్యూరిఫైయర్ బహూకరించారు. పాఠశాల విద్యార్థుల దాహార్తిని తీర్చి స్వచ్ఛమైన త్రాగునీరు అందించడానికి వాటర్ ప్యూరిఫైయర్ ఎంతో ఉపయోగపడుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వరరావు అన్నారు. జూటూరి గురుదత్త శర్మ విద్యార్థులు ఉపాధ్యాయులు వాటర్ ప్యూరిఫైయర్ ను ప్రారంభించారు. విద్యార్థులు చదువుతూనే బంగారు భవిష్యత్తు అని విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు ఆకాంక్షించారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని జబ్బార్ కాలనీలో బుధవారం విషాద ఘటన చోటుచేసుకుంది. స్థానికంగా అద్దె రూములో నివాసం ఉంటున్న ఇంజనీరింగ్ విద్యార్థి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు ఎం. హర్షిత్ (22). ఇతను సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళా శాలలో మూడో సంవత్సరం చదువుతున్నాడు. తోటి విద్యా ర్థులు రూముకు వచ్చేసరికి హర్షిత్ ఉరివేసుకొని వేలాడుతూ కనిపించడంతో ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. వెంటనే వేటపాలెం పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.




## పాడి- పంట విడదీయరాని శాఖలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: పాడి పంట విడదీరాని శాఖలని జిల్లా వనరుల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ యం, రజని కుమారి పేర్కొన్నారు. మండలంలోని ఎం నిడమనూరు గ్రామంలో బుధవారం పిఎం - ఆర్‌వై - డి పి ఆర్ రబి ట్రైనింగ్ లో భాగంగా జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారి సహకారంతో రెండు రోజులు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ పాడి పరిశ్రమ బాగుంటేనే పంట బాగా అందుతుందని తెలిపారు. వ్యవసాయం లాభసాటిగా ఉంటుందని తెలిపారు. స్థానిక పశు వైద్యాధికారిణి డాక్టర్ వై, ధనలక్ష్మ పశుపోషకులును ఉద్దేశించి మాట్లాడుతూ పాడి పరిశ్రమ లాభసాటిగా ఉండాలంటే పశువుల మేత వృధా కాకుండా చిన్న ముక్కలుగా కత్తిరించుకుని పశువులకు ఇవ్వటం వలన మేత వృధా కాకుండా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వనరుల కేంద్రం సహకారంతో పశుపోషకులకు కాల్షియం, మినరల్ మిక్సర్, నులి పురుగులు మందులు పంపిణీ చేశారు.

## పేద కళాకారులకు అండగా విశ్వకర్మ సిద్దు సేవా ట్రస్టు



పంగులూరు, మేజర్ న్యూస్: పేద కళాకారులకు అండగా విశ్వకర్మ సిద్ధిసేవ ట్రస్టు ద్వారా సేవలంది స్తామని ట్రస్ట్ చైర్మన్ సిద్దు వెంకట సుబ్బారావు అన్నారు. మండలంలోని బూదవాడ గ్రామంలోని విశ్వబ్రాహ్మణ వృద్ధ కళాకా రుడు వంగవోలు నాగే శ్వరరావుకు శ్రీ విశ్వకర్మ సిద్దు సేవా ట్రస్ట్ తరఫున సిద్దు కోటేశ్వరావు జ్ఞాప కార్థం సంక్రాంతి కానుకగా 25కేజీల రైస్‌ను అందజేశారు.

## 9న మండల కేంద్రంలో ప్రజాదర్బార్

అర్ధవీడు, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమం జరుగును అని ఎంపీడీవో సెక్ర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్ధవీడు పాపనేంపల్లి బొల్లుపల్లి పెద్ద కందుకూరు తదితర గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చినట్లయితే సమస్యలు పరిష్కారం కాపాడునని ఆయన తెలిపారు అలాగే సమస్యలు తెలియజేయాల్సిన వారు వారి ఆధార జిరాక్స్ కాపీతో పాటు ఏ సమస్య తెలియజేయదలుచుకున్నారో ఆ సమస్యకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను తీసుకురావాల్సిందిగా ఆయన ఈ సందర్భంగా కోరారు.

## పిడిసిసి బ్యాంక్ చైర్మన్ సీతారామయ్యకు జన్మదిన శుభాకాంక్షలు



కొండేపి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా పిడిసిసి బ్యాంకు చైర్మన్ వెంకటరమణ వైద్యశాల అధినేత డాక్టర్ కామేపల్లి సీతారామయ్య పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొర్రెపాటి రామయ్య చౌదరి కలసి ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: డిఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదాలు, నేరాల నియంత్రణలో ఆటో డ్రైవర్లు పోలీసులకు సహకరించాలని ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు కోరారు. ఒంగోలు ట్రాఫిక్ సీఐ జగదీష్‌ల ఆధ్వర్యంలో బుధవారం పోలీస్ కల్యాణ మండపంలో రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా ఆటో డ్రైవర్లుకు అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా రోడ్డు భద్రతా, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి, ఆటో డ్రైవర్లు తప్పకుండా యూనిఫాం ధరించాలని, ప్రయాణికులతో మర్యాదగా నడుచుకోవాలని, నిర్లక్ష్యంగా, సెల్ ఫోన్ మాట్లాడుతూ మద్యం సేవించి, అతి వేగంగా ఓవర్ లోడుతో ఆటోలు నడపరాదన్నారు. ఆటో డ్రైవర్ల వృత్తిని జాగ్రత్తగా, గౌరవంగా నిర్వహించాలని, ఆటో డ్రైవర్లు నిబంధనలు మేరకు నడుచుకుంటే రహదారి ప్రమాదాలు తగ్గడమే కాకుండా చాలా వరకు ట్రాఫిక్ అవాంతరాలు ఉండవన్నారు. ట్రాఫిక్ సీఐ జగదీష్ మాట్లాడుతూ ఆటో ప్రయాణికులను సురక్షతంగా గమ్యస్థానాలకు చేర్చే భాద్యత వారిపై ఉన్నదని, ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకొనేటప్పుడు వారిని దించేటప్పుడు రోడ్డుకు దూరంగా మార్జిన్‌లో ఆపుకోవాలన్నారు. ముఖ్య కూడళ్ళలో అనగా ఒంగోలులోని అద్దంకి బస్టాండ్, కొత్తపట్నం బస్టాండ్‌ల వద్ద అస్తవ్యస్తంగా ఆటోలను నిలుపుతున్నారని అట్టి వారిపై చర్యలు తీసుకోబడునని చలానాలు విధించబడునున్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు 1 టౌన్ సీఐ నాగరాజు, తాలూకా సీఐ విజయకృష్ణ, ఎంవిఐ రామచంద్రరావులు మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలపై తగు సూచనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సైలు మాల్యాద్రి, శివ ప్రసాద్, శ్రీనివాస్, సిబ్బంది, ఆటో డ్రైవర్లు సుమారు 400 మంది పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా చీమకుర్తి పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మద్దిపాడు ఏఎంసీ చైర్మన్ మన్నంప్రసాద్, టిడిపి నాయకులు కాట్రగడ్డ రమణయ్య, యడ్లపల్లి రామబ్రహ్మం, సూరంపల్లి హనుమంతరావు, రావిపాటి రాంబాబు, గొల్లపూడి సుబ్బారావు, గొల్లపూడి కోటేశ్వరరావు, కూనంనేని లోకేష్ తదితరులు హాజరై క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ క్రికెట్ పోటీలను కమిటీ సభ్యులు యడ్లపల్లి సురేష్, గొల్లపూడి తిరుమల, పారెళ్ళ శ్రీనివాసరావు, గొల్లపూడి సుమంత్ క్రికెట్ టోర్నమెంట్‌ను పర్యవేక్షిస్తున్నారు. ప్రారంభమైన తొలిరోజు క్రికెట్ పోటీలు ఈనెల 17వ తారీకు వరకు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. పోటీలలో గెలుపొందిన వారికి ఎన్టీఆర్ వర్ధంతి రోజున ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# పింఛన్ సొమ్ము కోసం స్నేహితుడి కిరాతక హత్య

### నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలో సంచలనం సృష్టించిన హత్య కేసును మార్కాపురం డిఎస్పి యు.నాగరాజు ఆధ్వర్యంలోని కంభం సీఐ మల్లికార్జున బేస్తవారిపేట సబ్ ఇన్స్పెక్టర్ రవీంద్రారెడ్డి ఎంతో చాకచక్యంగా బుధవారం నిందితుడు చిన్న రంగయ్యను బుధవారం అరెస్ట్ చేసినట్లు మార్కాపురం డిఎస్పి నాగరాజు తెలిపారు. బేస్తవారిపేట పోలీస్ స్టేషన్లో మార్కాపురం డిఎస్పీ నాగరాజు తన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బెస్తవారిపేట మండలంలోని బీసీ కాలనీలోని దూదేకుల నాగూర్ ఇంటిని అద్దెకు తీసుకొని గత కొంతకాలంగా పొట్టేలు మాంసమును బెస్తవారిపేటలో విక్రయించు కుంటున్న కొమరోలు చిన్న రంగయ్య, జయంపు కృష్ణ అను ఇద్దరూ గత కొంతకాలంగా ఒకే చోట ఉంటూ వ్యాపారం సాగిస్తుండే వారిని తెలిపారు. గత డిసెంబర్ నెల 31వ తారీఖున జయంబు కృష్ణయ్యకు ప్రభుత్వ పింఛన్ రావడంతో వచ్చిన రూ.4000లు పింఛన్లు ఇంట్లో సరుకుల కోసం ఇమ్మని అడుగులుగా దాని విషయమై ఇరువురి మధ్య కొంత గొడవ జరిగినట్లు తెలిపారు. సదరు చిన్న రంగయ్య ఆవేశంతో నిద్రిస్తున్న జయంబు కృష్ణయ్యను మాంసం కోసే కత్తితో గొంతుపై, రెండు చేతి మనికట్లను నరకడంతో మృతుడు జయంబు కృష్ణయ్య అక్కడికక్కడే మరణించడం జరిగింది. ఈ విషయమై భయపడిన కొమరోలు చిన్న రంగయ్య ఇంట్లో నుంచి పారిపోవడం జరిగిందన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు, డిఎస్పి నాగరాజు ఈ కేసును ఎంతో వ్యక్తిగతంగా తీసుకొని కంభం సిఐ మల్లికార్జున బెస్తవారిపేట సబ్ ఇన్స్పెక్టర్ రవీంద్రారెడ్డితో కలిసి ఈ కేసును పూర్తి చేయడం జరిగింది డిఎస్పి నాగరాజు తెలిపారు. నిందితుడినీ గిద్దలూరు కోర్టులో ఆధారపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## స్మశానంలో చిల్లచెట్లు తొలగింపు



పంగులూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలమేరకు మండలంలోని తక్కల పాడు గ్రామంలోని స్మశానవాటికలో చిల్లచెట్లను తొలగిస్తున్నట్లు మండల తాసిల్దార్ సింగారావు తెలిపారు. సర్వే నంబర్ 69లో ఉన్న స్మశానంలో ముళ్ళ చెట్లు భారీగా పెరగ డంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకు వెళ్ళగా త్వరితంగా ముళ్ళ చెట్లను తొలగించాలని ఆదేశించారు. దీంతో స్మశానంలో ముళ్ళ చెట్లను తహసిల్దార్ సింగారావు ఆధ్వర్యంలో తొలగించారు.



## రీ సర్వేను సక్రమంగా నిర్వహించాలి

టంగుటూరు, మేజర్‌న్యూస్: రీ సర్వేను సక్రమంగా నిర్వహించి భూ యజమానులకు న్యాయం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ పేర్కొన్నారు. మండలంలోని కాకుటూరి వారి పాలెం గ్రామంలో బుధవారం రిసర్వే కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులను అడిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారుల ఉద్దేశించి మాట్లాడుతూ రి సర్వే కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించి రైతులకు భవిష్యత్తులో సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు. ఎవరికి ఎంత భూమి ఉన్నదో ఉన్నది ఉన్నట్లుగా సర్వే నిర్వహించి దానిని ఆన్లైన్లో ఎక్కించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారి, మండల డిప్యూటీ తహసిల్దార్ శ్రీనాథ్, మండల సర్వేయర్ నందయ్య, వీఆర్వో మోషే, రైతులు పాల్గొన్నారు.

## డార్మెంటరీకి గూడూరి శంకుస్థాపన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో డాక్టర్స్ డార్మెంటరీకి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. నూతన మండల పరిషత్ కార్యాలయాన్ని ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు బుధవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దోర్నాల మేజర్ పంచాయితీ సర్పంచ్ చిత్తూరి హారిక, ఎంపీడీవో టి.లక్ష్మసూన్నదేవి, తాసిల్దార్ సిహెచ్. అశోక్‌కుమార్‌రెడ్డి, ఎస్‌కె.మాబు. జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఏరువా మల్లికార్జునెడ్డి. సొసైటీ చైర్మన్ బట్టు. సుధాకర్‌రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి తంగిరాల అశోక్ రెడ్డి,పంచాయతీరాజ్ డిఈ సుబ్బారెడ్డి, దోర్నాల పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావు, ఎంఈఓ బి.మస్తాన్ నాయక్, రావి క్రింది.సుబ్బరత్నం జనసేన పార్టీ మండల అధ్యక్షులు కేతి.వెంకట మోహన మురళి,దేసు. నాగేంద్రబాబు,దొడ్డ .శేషాద్రి. చంటి, జనసేన పార్టీ నాయకులు గుర్రాల. ప్రసాద్ గుంటక సుబ్బరాయుడు, డీలర్ దానం, కొప్పుల సుబ్బారెడ్డి, ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంజమ్మకు టిడిపి నేతల నివాళులు

సంతనూతలపాడు,మేజర్‌న్యూస్: మండలంలోని మంగమూరు అంబేద్కర్ నగర్ చెందిన కొండ సింగు బ్రహ్మయ్య సతీమణి అంజమ్మ బుధవారం మృతి చెందారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మండల టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, ఒంగోలు ఎన్‌ఎస్‌పి డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు నల్లూరి కృష్ణారావు తదితరులు అంజమ్మ మృతదేహానికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు కే.గోపికృష్ణ, స్థానిక నాయకులు కొండ సింగ్ రాజు, పైడి యుగంధర్, పరుసు బుజ్జి, పెయ్యల తిరుపతి స్వామి, కందుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని అంజమ్మకు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.



సూర్య
www.suryaa.com






## పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ అధ్యయన పర్యటనలో ఎంపి తెన్నేటి


బాపట్ల, మేజర్‌న్యూస్: లోక్ సభ ప్యానల్ స్పీకర్, కేంద్ర హోం వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, బాపట్ల పార్లమెంటు సభ్యులు గౌరవనీయులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ బుధవారం హోం వ్యవహారాలపై పార్లమెంటరీ స్థాయి కమిటీ నిర్వహించిన అధ్యయన పర్యటనలో భాగంగా తమిళనాడు రాష్ట్రం కోడైకెనాల్ లో నిర్వహించిన సమావేశంలో కమిటీ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా విపత్తు నిర్వహణ, విపత్తులకు ముందస్తు సిద్ధత (Disaster Preparedness & Management) అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ప్రకృతి విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, అత్యవసర స్పందన వ్యవస్థలు, ప్రజల భద్రతకు అనుసరించాల్సిన వ్యూహాలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి అంశాలపై లోతైన సమీక్ష జరిగింది.



## కోడి, పొట్టేళ్ల పందేల నిర్వహణ చట్టరీత్యా నేరం : కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల

సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు మరియు పొట్టేళ్ళ పందేలు నిర్వహించడం చట్టరీత్య నేరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన కోడి పందాలు నిర్వహించడం పాల్గొనడం చట్టరీత్యా నేరమని గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు మరియు పొట్టేళ్ళ పందేలు నిర్వహించడం పాల్గొనడం చట్టరీత్య నేరమని తెలిపారు. కోడి పందే లు నిర్వహించిన, ప్రోత్సహించిన, పాల్గొనిన వారిపై చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోడి పందాలు నిర్వహి ంచడం పాల్గొనడం చట్టరీత్యా నేరమని గోడ పత్రికను జిల్లా కలెక్టర్‌తో పాటుగా పశుసంమిధక శాఖ జెడి డాక్టర్ వేణుగోపాల్, ఆర్డీఓ పి.గ్లోరియా, డి యం & హెచ్ ఓ.డాక్టర్ విజయమ్మ, సివిల్ సప్లైస్ డి యం.శ్రీలక్ష్మి, కలెక్టరేట్ ఏ ఓ.మల్లిఖార్జున్ రావ్,డి ఎస్ పి. ఆవిష్కరించారు.



## కేజీబీవీ పాఠశాలను సందర్శించిన ఎంపిడివో

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బిట్రగుంట గ్రామ సమీపంలో ఉన్న కేజీబీవీ పాఠశాలను ఎంపీడీవో ఎంవి రమణమూర్తి బుధవారం సందర్శించారు తొలుత మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. అనం తరం పదవ తరగతి విద్యార్థులకు కలిసి ఉపాధ్యాయుల విద్యార్థుల విద్య ఏ విధముగా అందిస్తున్నారు. విద్యార్థుల స్థాయి ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట డిప్యూటీ ఎంపీడీవో పి.సుబ్బారావు పాఠశాల ప్రత్యేక అధికారి ఎన్ స్రవంతి పంచాయతీ కార్యదర్శి షఫీ పాల్గొన్నారు.

# బియస్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే ఉగ్ర

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగ సందర్భంగా సిఎస్ పురం జిబివి ప్రక్కన నిర్వహిస్తున్న బియస్ఆర్ మెగాక్రికెట్ టోర్నమెంట్ బుధవారం కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకుని అనంతరం టాస్ వేసి పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే క్రికెట్ బ్యాటింగ్ చేసి నాయకులు, యువకుల్లో ఉత్సాహం నిలిపారు అనంతరం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పండుగల సందర్భంగా క్రీడలు నిర్వహించడం అభినందనీయమని క్రీడలు క్రీడాకారుల మధ్య స్నేహసంబంధాలు పెంపొందించి మానసిక ప్రశాంతత ఉల్లాసాన్ని అందిస్తాయని క్రీడాకారులు గెలుపు ఓటములు సమానంగా తీసుకుని ప్రశాంత వాతావరణంలో ఆడుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా బియస్ఆర్ టోర్నమెంట్ నిర్వాహకులను బహుమతుల దాతలను క్రీడాకారులను





అభినందించారు. అనంతరం మండలంలోని డిజిపేట గ్రామంలో గ్రామపెద్దల సహకారంతో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలు క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, నాయకులు బొబ్బురిరమేష్, బొమ్మనబోయిన వెంగయ్య, యన్.సి.మాలకొండయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు,తోడేటి పెదఅల్లూరయ్య, గోదాసు జయరాములు, పునుగుపాటి రవికుమార్, ఏ.రామకృష్ణం రాజు, పి.నర సయ్య, గ్రంధి హేమసుందరం, ఇండ్ల వెంకటసత్యం, జాన పాటిరాజా, బోయళ్లనారాయణరెడ్డి, దొరతి తిరపతయ్య, వెంకట కొండయ్య, తోట చిన్నా, ఆర్.వి, మహ బూబ్ బాషా, మణి, పలువురు నాయకులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.







# మంత్రి అనగాని జన్మదిన వేడుకలకు సిద్ధం చేస్తున్న ప్రాంగణం

రేపల్లె, మేజర్‌న్యూస్: నియోజకవర్గ ప్రజల ఆరాధ్య దైవం నిత్యం నియోజకవర్గ ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకునే మహోన్నతమైన మనసు కలిగిన స్నేహశీలి అభివృద్ధి ప్రదాత రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ జన్మదిన వేడుకలకు నారాయణ కళాశాల పాత సత్య సాయి స్కూలు ప్రాంగణాన్ని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దండుప్రోలు పిచ్చియ్య, గూడపాటి శ్రీనివాసరావు, తాతా ఏడుకొండలు మురహరి రావు కేసన రామకృష్ణ, జమీర్,డొక్కు బుజ్జి,లు బుధవారం స్థలాన్ని పరిశీలించి పనులు చేస్తున్న వారికి పలు సూచనలు సలహాలు అందజేశారు వేడుకలకు విచ్చేస్తున్న ఏ ఒక్క కార్యకర్త కూడా నిరుత్సాహ పడకుండా ఆనందంతో ఆహారం తీసుకుని ఆనందంతో వెళ్లే విధంగా భోజనాల వద్ద ఎలాంటి ఎద్దడి లేకుండా అధిక సంఖ్యలో కౌంటర్ల ఏర్పాటు చేస్తున్నారు. శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే నాయకులు కార్యకర్తలు అధికారులు వాహనాలను పార్కింగ్ చేసుకోవడానికి ప్రత్యేకమైన స్థలాన్ని కేటాయిస్తున్నారు. ఏర్పాట్లను ఎప్పటికప్పుడు మంత్రి సోదరులు శివప్రసాద్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

# నాగబ్రహ్మారెడ్డి ప్రతిభ జిల్లాకే కీర్తినిస్తుంది: ఎస్పీ

సూర్యప్రతినిధి, బాపట్ల

బాపట్ల పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ, స్విమ్మింగ్ పోటీలలో రాణించి జిల్లా పోలీస్ కీర్తిని జాతీయ స్థాయిలో ఇనుమడింపజేయడం అభినందనీయమని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ప్రశంసించారు. శ్రీ రామ్ సీ స్విమ్మింగ్ క్లబ్ ఆధ్వర్యంలో గుజరాత్ రాష్ట్రం, పోరుబందర్‌లోని అరేబియా సముద్ర తీరంలో నిర్వహించిన 'ఆల్ ఇండియా సీ స్విమ్మింగ్' పోటీల్లో బాపట్ల జిల్లా పీజీఆర్ఎస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న 2013 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ పి. నాగ బ్రహ్మారెడ్డి కానిస్టేబుల్ పి.నాగ బ్రహ్మారెడ్డి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో ఎస్పీ బ్రహ్మారెడ్డిని మెడల్‌తో సత్కరించి, ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. 5 కిలోమీటర్ల స్విమ్మింగ్ పోటీని 1 గంట 40 నిమిషాలలో పూర్తి చేసి ద్వితీయ స్థానంలో నిలిచాడన్నారు. 1 కిలోమీటర్ స్విమ్మింగ్ పోటీని 22 నిమిషాలలో ముగించి తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాడన్నారు. జాతీయ స్థాయిలో వరుసగా పతకాలు సాధించడం గర్వకారణమని కొనియాడారు. గతంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో జరిగిన వివిధ పోటీల్లో పాల్గొని మొత్తం 15స్వర్ణాలు సాధించారని ఎస్పీ గుర్తుచేశారు.





## జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు

సూర్య ప్రతినిధి, మార్కాపురం, మేజర్‌న్యూస్: జాతీయ రహదారి భద్రతా మహోత్సవం సందర్భంగా మార్కాపురం పట్టణం నందు స్థానిక ఆర్టీఓ కార్యాలయం నుండి కంబం సెంటర్ వరకు రోడ్డు భద్రతల గురించి అవగాహన కల్పిస్తూ చేపట్టిన ర్యాలీలో పాల్గొన్న మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి మరియు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ . ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, బీజేపీ నాయకులు పీవీ కృష్ణారావు, డీఎస్పీ నాగరాజు, ఆర్టీఓ అధికారి చందన, సీఐ సుబ్బారావు, మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ మాధవరావు, ఎస్ఐ సైదాబాబు, ఎస్ఐ అంకమరావు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, ఉమ్మడి రవీంద్ర, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొనడం జరిగింది.





# స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ నిర్మాణం లక్ష్యం: ఎమ్మెల్యే ఉగ్ర

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచి చెత్తాచెదారం లేకుండా స్వచ్ఛగ్రామాలుగా తీర్చిదిద్ది స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ నిర్మాణం ప్రతిఒక్కరి లక్ష్యం కావాలని ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రమైన సిఎస్ పురం గ్రామపంచాయతీకి స్వచ్ఛఆంధ్ర కార్పోరేషన్ ద్వారా సుమారు 3,30,000 రూపాయలతో అందజేసిన ఎలక్ట్రిక్ ఆటోను స్థానిక శ్రీరాంపద్మావతి, పలువురు నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం స్వచ్ఛ పంచాయతీలుగా చెత్తరహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి విజన్ 2047 లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా ఎలక్ట్రిక్ ఆటోలను అందజేస్తున్నట్లు ప్రతిఒక్కరు గ్రామాలను చెత్తరహిత స్వచ్ఛగ్రామాల నిర్మాణానికి కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, తహశీల్దార్ వి.ప్రసాద్,సర్పంచ్ శ్రీరాంపద్మావతి, అధికారులు, పలువురు టిడిపి జనసేన బిజెపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం: ఎమ్మెల్యే

కనిగిరి, మేజర్‌న్యూస్: క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర ధారుడ్యానికి ఎంతో ఉపయో గపడతాయని పార్లమెంట్ టీడీపి అధ్యక్షులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నమెంట్‌ని ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. క్రికెట్ ఆడి యువకులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రా ంతి పండుగ



వేళల్లో గ్రామీణ ప్రాంతాల్లోని యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా ఉండేందుకు ఈ క్రికెట్ పోటీలు ఎంత ఉపయోగపడతాయని అన్నారు. గెలుపోటములు సమానంగా స్వీకరించి ఆటలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దొడ్డా సురేష్‌రెడ్డి ,పట్టణ యువత అధ్యక్షులు అచ్చాల రవి ,కౌన్సిలర్ పి.రాజశేఖర్‌రెడ్డి టీడీపి నాయకులు ఎస్ విజయభాస్కర్ రెడ్డి, షేక్ షరీఫ్ తదితరులు ఉన్నారు.





## శ్రీహర్షిణిలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

### ముగ్గుల పోటీలకు విశేష స్పందన




ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రీహర్షిణి డిగ్రీ, పీజీ కళాశాలలో సంక్రాంతి వేడుకలను విద్యార్థుల ఉత్సాహం మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం సంప్రదాయ అలం కరణలు, సంక్రాంతి శుభాకాంక్షల కార్యక్రమాలు, ఆకర్షణీయమైన చక్కటి ముగ్గులతో పండుగ వాతావరణాన్ని సంత రించుకుంది. ఈ సంక్రాంతి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో మొత్తం 280 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా, కళాశాల మొత్తం బైపాస్ డిగ్రీ క్యాంపస్ అంతటా 150కు పైగా ముగ్గులను విద్యార్థులు సృజనాత్మకంగా రూపొందించారు. ముగ్గుల ద్వారా సంక్రాంతి పండుగకు సంబంధించిన సంప్రదాయం, సంస్కృతి, గ్రామీణ జీవనశైలిని విద్యార్థులు అద్భుతంగా ప్రతిబింబించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల చైర్మన్ గోరంట్ల రవి కుమార్, డైరెక్టర్ జి.హర్షిత్, సెక్రటరీ కరెస్పాండెంట్ గోరంట్ల కవిత, కళాశాల డీన్ దాడి ఆంజనేయులు, ప్రిన్సిపల్ నాగేంద్ర, కళాశాల కార్యక్రమాల అధిపతి తెల్ల అనూష, బి. సాయి రాజేష్‌తో పాటు సుమారు 30 మంది అధ్యాపకులు హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమానికి 2000 మందికి పైగా విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థుల ఉత్సాహం, భాగస్వామ్యం, ప్రోత్సాహం కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చింది. ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల ప్రదాన కార్యక్రమం రేపు అనగా గురువారం సాయంత్రం కళాశాల ప్రాంగణంలో నిర్వహించే సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో ప్రకటించబడుతుందని నిర్వాహకులు తెలిపారు.

# పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించకపోతే ఎలా





కనిగిరి, మేజర్‌న్యూస్ :పట్టణంలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు సక్రమంగా చెల్లించడం లేదని వారు ఎలా బ్రతకాలని మున్సిపల్ వైస్ చైర్మన్ పులిశాంతి అధికారులను ప్రశ్నించారు. బుధవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగింది .సమావేశంలో పులి శాంతి మాట్లాడుతూ నూతన సంవత్సరం సంధర్భంగా పట్టణం అంతా ఫ్లెక్సీలు కట్టారు కానీ వాటి వల్ల 20వేలు వచ్చిందని చెప్పడం ఏమిటని అధికారులను నిలదీశారు. మున్సిపాలిటీలో టాక్స్‌లేని ఇళ్ళు చాలా ఉన్నాయని వాటిని గుర్తించి పన్ను విధించి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. 7వ వార్డు కౌన్సిలర్ తమ్మనేని సుజాత మాట్లాడుతూ తన ఇంటి ముందు వీధి లైటు వెలగక 4 నెలలు అవుతున్నదని తనకు ప్రాధాన్యత ఇవ్వక పోగా అభివృద్ధి పనులకు సంభందించి కనీసం సమాచారం కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కౌన్సిలర్ దేవకీ రాజీవ్ మాట్లాడుతూ కుక్కల బెడద ఎక్కువగా ఉన్నదని వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. కోఆప్షన్ సభ్యులు చింతం శ్రీను మాట్లాడుతూ కోఆప్షన్ సభ్యులకు గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు. వైస్ చైర్మన్ మాణిక్యరావు మాట్లాడుతూ తన వార్డులో డ్రైనేజి నిర్మాణానికి నిధులు మంజూరైన ఎందుకు పనులు చేపట్టలేదని అధికారులను ప్రశ్నించారు. కౌన్సిలర్ దేవకీ సత్యవతి మాట్లాడుతూ తన వార్డులో డ్రైనేజి కాలువలు నిర్మించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ప్రాధాన్యత క్రమంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు .ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ పి శ్రీధర్ ,మేనేజర్ ప్రసాద్ ,కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## గుడి, బడి రెండూ మైలురాళ్లు

### బిజెపి రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి పిడతల రమేష్‌రెడ్డి


గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోవెలసి ఉన్న శ్రీశ్రీభగవాన్ కాశినాయన ఆశ్రమం నందు పేదల ఆకలి తీర్చుట కొరకు ప్రతి బుధవారం దాతల సహకారంతో భోజనం ఏర్పాటు చేస్తున్నామని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణ రెడ్డి సంఘసేవకులు తెలిపారు. కాశినాయనకు కృష్ణమూర్తి పండితులచే అభిషేకంచేసి పూజ నిర్వహించి దాతలకు తీర్థప్రసాదాలు అందించారు. కాశినాయన గిద్దలూరు ప్రాంతంలో ఎక్కువగా ఉండేవారు. పేదల ఆకలి తీర్చండని ఆలయాల దగ్గర భోజనాలు ఏర్పాటు చేయండని నాయన శిష్యులకు తెలిపేవారన్నారు. ఆయన ఆజ్ఞ ప్రకారం ఆయన మాట కోసం ఈ బుధవారం రోజు పొదలకొండపల్లె గ్రామానికి చెందిన గొంటు చిన్న వెంకటరెడ్డి వారి ధర్మపత్ని గొంటు వెంకటలక్ష్మ పేదల కోసం 6500 అందించి స్వయంగా భోజనం వండి వడ్డించారు. శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమం కమిటీ సభ్యులు దాతకు కాశినాయన ఫొటో అందించి ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. దాత మాట్లాడుతూ దుబారా ఖర్చులు ఎన్నో చేస్తున్నామన్నారు. ఈరోజు మనమే స్వయంగా వడ్డించడంతో పేదల ముఖంలో ఆనందం చూశామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కిసాన్ సెల్ పిడతల రమేష్ రెడ్డి, కాశినాయన భక్తులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి చేయూత అభినందనీయం

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్:పాఠశాల అభివృద్ధికి దాతల చేయూత అభినంద నీయమని పలువురు అన్నారు.బుధవారం సిఎస్ పురం ఎస్టీ ప్రాథమిక పాఠశాలకు సుమారు రూ.12,000లు విలువగల కుర్చీలు,రాక్‌లను స్థానికులు బల భద్ర ఇమ్మానుయేల్ ఎస్తేరమ్మ దంపతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, స్థానికులు ఉన్నారు.

# సీఎం చంద్రబాబుని కలిసిన ఏపిటిఎఫ్ నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: 2017లో తమరు చేసిన ఏకీకృత సర్వీసు రూల్స్ అమలు కాకుండా ఆగిపోయి ఉన్నవని తమరు జోక్యం చేసుకొని ఆ ప్రక్రియను పూర్తి చేయాలని అన్ని వివరాలతో కూడిన లేఖను అందించి ముఖ్యమంత్రిని కోరారు. 12వ పిఆర్సి గడువు 29 నెలలు అయిపోయి నందున ఉద్యోగ ఉపాధ్యాయులకు 12వ వేతన సవరణను అమలు చేయాలని.స్థానిక సంస్థలలో కారుణ్య నియామకాల ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇంకా రావాల్సిన పెండింగ్ డిఏలను విడుదల చేయాలని ఉద్యోగులకు ఉపాధ్యాయులకు రావలసిన సరెండర్ లీవ్ బకాయిలను చెల్లించాలని రిటైర్మెంట్ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు గ్రాట్యుటీ, సరెండర్ లీవ్



బకాయిలను ఇవ్వాలని జూన్ నెల నుంచి పెండింగ్ ఉన్న పిఎఫ్, ఎపిజిఎల్ఐ క్లయిములను పూర్తిగా చెల్లించాలని, 90శాతం నగదును ఇంకా చెల్లించని సిపిఎస్ వారికి వెంటనే చెల్లించాలని 2018 నాటినుండి 2023 వరకు ఇచ్చిన డి.ఏ జీవోల అరియర్స్‌ను, 11వ పిఆర్సి బకాయిలు మంజూరు చేయాలని సిపిఎస్‌ను మరోసారి పునః సమీక్షించి రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తదతర సమమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.హృదయ రాజు, ఎస్.చిరంజీవి ముఖ్యమంత్రి గారిని కోరినట్లు, ఏపీటీఎఫ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు వై.శ్రీనివాసులు, మార్కాపురం జిల్లా ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి టి.పాండు రంగస్వామి, గౌరవ అధ్యక్షుడు ఎస్ హెచ్ కబీర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. వి .శేషు కుమార్, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ సభ్యులు వి వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి జి. పాండు ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు డి.వి.పిచయ్య, ఎంవి రమేష్ , ఖాదర్ వలీ తదితరులు తెలిపారు.

# మినీ స్టేడియం వద్ద షాపులకు తాళం

**గతంలో అద్దెకు తీసుకున్న వ్యక్తులకు ముగిసిన లీజు గడువు**

**అద్దె చెల్లించకుండా, ఖాళీ చేయకుండా అయిదు మాసాలుగా కాలయాపన**

**రంగంలోకి దిగిన స్పోర్ట్స్ అధారిటి అధికారులు, పోలీసుల సాయంతో షాపులకు తాళం**

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: స్థానిక మిని స్టేడియం బయట స్పోర్ట్స్ అధారిటి ఆధీనంలో ఉన్న షాపులకు స్పోర్ట్స్ అధారిటి అధికారులు బుధ వారం తాళాలు వేశారు. గతంలో నాలుగు షాపులు లీజుకు తీసుకొన్న వ్యక్తులకు గత ఐదు మాసాల కిందట లీజు గడువు ముగిసింది. మరలా వేలం నిర్వహించి షాపులు కేటాయింపు చేయాల్సి ఉంది. దీంతో స్పోర్ట్స్ అధారిటి అధికారులు పలు మార్లు షాపులు



అనుభవిస్తున్న వారికి నోటీసులు జారి చేశారు. ఆనోటీసులను చించి వేయడంతో, పోస్టు ద్వారా కూడా వారికి నోటీసులు పంపారు. అయినప్పటికీ వారి నుంచి స్పందన లేకపోవడం, షాపులు ఖాళీ చేయకపోవడంతో అధికారులు బుధవారం పోలీసుల సాయంతో షాపులను ఖాళీ చేయించి తాళాలు వేశారు. ఈసందర్భంగా మిని స్టేడియం వద్ద షాపులు అనుభవిస్తున్న వారికి, అధికారులకు మధ్య వాగ్వివాదం జరిగింది.



## భూమిపై రైతుకే పూర్తి హక్కు

పామూరు, మేజర్‌న్యూస్: భూమిపై రైతుకు సందేహం లేకుండా పూర్తి హక్కు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, భూ వివాదాలకు శాశ్వతంగా చెక్ పెట్టే దిశగా ప్రభుత్వ విధానాలు కచ్చితంగా అమలు చేస్తున్నట్టు తహసీల్దార్ రామచంద్రుని వాసుదేవరావు అన్నారు. చిలకపాడు గ్రామంలో బుధవారం రైతులకు భూమిపై సంపూర్ణ హక్కు కల్పిస్తూ ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నుచ్చుపొద ఉప సర్పంచ్ గోళ్ళ వెంకటేశ్వర్లు, టీడీపీ లీగల్ సెల్ నాయకులు, ఆర్ఐ, వీఆర్వో, డి.రవి, రైతులు పాల్గొన్నారు.

# వికసిత భారత్ జీ రామ్ జీ బిల్లును వ్యతిరేకిస్తూ వినతి

చీమకుర్తి, మేజర్‌న్యూస్:మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పీక నొక్కుతూ మోడీ ప్రభుత్వం తెచ్చిన విబిజీ రాంజీ బిల్లును వ్యతిరేకిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో చీమకుర్తిలో బుధవారం ఉపాధి హామీ ప్రాజెక్ట్ డైరెక్టర్ కు వినతిపత్రం ఇవ్వటం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కంకణాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని పేక నొక్కి జాతిపిత మహాత్మా గాంధీ పేరు మార్చి, పేదల హక్కులను కాలు రాస్తూ, రాష్ట్రాలు మీద భారాలు మోపుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో పెట్టిన విబిజి రాంజీ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు గ్రామీణ పేదలతో పాటు దేశాభివృద్ధిని ఉపయోగపడే ఈ చట్టాన్ని మార్చడంలో రానున్న రోజుల్లో మరింత పేదరికం పెరిగే అవకాశాలు ఉన్నాయని చట్టాన్ని నీరుగారిచే అవకాశాలు ఉన్నాయని పాత చట్టాన్ని కొనసాగించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పి.ఆంజనేయులు పొత్తూరి సురేష్ ఎం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఎస్సైను కలిసిన దారపనేని

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో ట్రాఫిక్ సమస్య ప్రజలకు ఇబ్బందిగా మారుతోందని, ముఖ్యంగా ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాల్లో క్రమశిక్షణ లోపిస్తోందని ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని నూతన ఎస్సై కట్టా అనూక్‌ను కనిగిరి ఏఎంసి మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ కోరారు. పామూరు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు బైరెడ్డి జయరామిరెడ్డి, మోపాడు గ్రామ అధ్యక్షులు మోరుబోయిన గిడ్డయ్య యాదవ్, నుచ్చుపొద ఫిషర్‌మెన్ కమిటీ మాజీ అధ్యక్షులు కొలారి ఖాజా రహంతుల్లా, నాయకులు యరసింగు రాయుడు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైను కలిసిన పువ్వాడి వెంకటేశ్వర్లు



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై అనూక్‌ను బుధవారం టిడిపి మండల మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన ఎస్సై అనూక్‌ను శాలువా కప్పి శు భాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ ప్రజల రక్షణే ప్రధాన లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేయాలని కోరారు. ప్రజలకు పోలీస్ వ్యవస్థపై విశ్వాసం పెరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ గుంటుపల్లి శ్రీనివాసులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బోయిళ్ళ నారాయణరెడ్డి, టిడిపి మండల నాయకులు, ప్రముఖ బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లు, పువ్వాడి రామారావు, కాజా రంతుల్లా, తడికిమళ్ళ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## శక్తి సదన్‌లో మహిళలకు చీరలు బహుకరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్:ఆంధ్రప్రదేశ్ మహిళాభ్యుదయ సమితి ఆధ్వర్యంలో ఆర్‌వి హ్యాండ్లూమ్స్ వారి సహకారంతో హౌసింగ్ బోర్డ్‌లోని శక్తి సదన్ మహిళల షెల్టర్ హోమ్‌లో నూతన సంవత్సర సందర్భంగా నూతన వస్త్రాల పంపిణీ చేయడం జరిగింది. 45 మందికి పైగా మహిళకు చీరలు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సమితి కోశాధికారి బీరం అరుణ అధ్యక్షత వహించ అతిథులుగా సమితి అధ్యక్షురాలు తేళ్ల అరుణ, ఎక్స్ మహిళా కమిషన్ మెంబర్ తమ్మిశెట్టి రమాదేవి, గుంటుపల్లి శ్రీదేవి, సిహెచ్ కనకదుర్గ, శనగపల్లి హరి శంకర్ తదితరులు పాల్గొన్నారు. సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని నూతన సంవత్సరంలో కొత్త అడుగులు వేయాలని ధైర్యంగా ముందుకు సాగాలని వక్తలు పిలుపునిచ్చారు. నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాలికకిడ్నాప్ కేసులో మూడేళ్ళు జైలు

బల్లికురవ, మేజర్‌న్యూస్: మైనర్ బాలికను కిడ్నాప్ చేసి ఆమెతో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో మండలంలో చెన్నుపల్లి గ్రామానికి చెందిన షేక్ మాబు జానీకి ఒంగోలు పోక్సో న్యాయస్థానం న్యాయమూర్తి శైలజ మూడు సంవత్సరాల జైలు శిక్ష, రూ. 5వేలు జరిమానా విధించారు. ఎస్సై నాగరాజు ఈ కేసుకు సంబంధించి వివరాలు వెల్లడించారు. 2022 నవంబర్ నెలలో జరిగిన ఈ కేసులో నేరస్తుడికి శిక్ష పడే విధంగా కేసు దర్యాప్తు జరిపి, ట్రైల్ మానిటర్ చేసిన బల్లికురవ పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ విష్ణువర్ధన్ రాజు అభినందించారు.

# ఫిర్యాదులొచ్చినా మాకేంటి భయం?!





మొదటి పేజీ తరువాయి పాటు తెలంగాణ తమిళనాడు కర్ణాటక ప్రాంతాల నుంచి వ్యర్థాలను తెప్పించి చెరువులో వేస్తున్నారు. వ్యర్థాలతో కూడిన వాహనాలు రోడ్ల వెంట వెళ్తున్నప్పుడు పక్కన వాళ్ళు దాని నుండి వచ్చే దుర్వాసనకు ముక్కు మూసుకోవాల్సిందే. పరిసర గ్రామాల ప్రజలు ఈ దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సోమవారం పదుల సంఖ్యలో కోళ్ల వ్యర్థాలు జంతు కళేబరాలతో కూడిన వాహనాలు చెరువుల వద్దకు వెళ తుంటాయని, ఆ సమయంలో గ్రామాల్లో దుర్వాసన అల్లాడిపోతున్నామని స్థానికులు అంటున్నారు. అదేవిధంగా చేపలు పట్టిన సమయంలో చెరువులో ఉన్న నీటిని పక్కనే చిలకలేరు వాగులోకి వదులుతారు. చిలకలేటిలో నీటిని తాగిన మూగజీవాలు అనారోగ్యానికి గురవుతున్నాయని పశుపోషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులు కన్నెత్తి చూడకపోవడం విమర్శలకు తావిస్తోంది. సంబంధిత శాఖ అధికారులు స్పందించి కోళ్ల వ్యర్థాల నుంచి వచ్చే దుర్వాసన నుంచి తమను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేత




త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం రైతు శ్రేయస్సు కొని గత ప్రభుత్వం పట్టాదారు పాస్ పుస్తకాలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫోటోతో ముద్రించిన పాస్ పుస్తకం పై జగన్మోహన్ రెడ్డి ఫోటోను తొలగించి రాష్ట్ర అధికార రాజముద్రతో ముద్రించిన రైతు పట్టాదారు పాస్ పుస్తకాలను తాసిల్దార్ కృష్ణమోహన్ పంపిణీ చేశారు. ముక్తి శీ పురం రెవెన్యూలోని రామసముద్రం గ్రామంలో 150 రైతు పట్ట పట్టాదారు పాస్ పుస్తకం రాష్ట్ర రాజముద్రతో కలిగిన పుస్తకాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా తాసిల్దార్ కృష్ణమోహన్ మాట్లాడుతూ రైతులకు భూ సంబంధమైన రికార్డులు సక్రమంగా ఉంటే ఇప్పటివరకు ఆన్లైన్లో కానివి ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చి ఏ సమస్య ఉన్న రెవెన్యూ పరంగా తమ కార్యాలయానికి వచ్చి సంబంధిత కాగితాలు అందజేస్తే రైతులకు ప్రభుత్వపరంగా చట్టబద్ధమైన విధంగా న్యాయం చేకూరుస్తామని తాసిల్దార్ కృష్ణమోహన్ అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు మేకల వ లరాజు యాదవ్ మల్లెల అల్లూర రెడ్డి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నల్లమడుగులలో బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని నల్లమడుగుల గ్రామంలో గ్రామస్థులు, గ్రామపెద్దల సహకారంతో ఈనెల 14,15,16 తేదీల్లో ప్రకాశం,నెల్లూరు జిల్లాలస్థాయిలో బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈపోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమబహుమతి దాత ముడు మాలశివారెడ్డి 15,000 నగదు ట్రోఫీ,రెండవ బహుమతి దాత బిజ్జముల శివారెడ్డి 10,000 నగదు ట్రోఫీ,మూడవ బహుమతిదాత షేక్ ఖాజామొలాలి 5000 నగదు ట్రోఫీ,ఉత్తమప్లేయర్ ట్రోఫీదాత దుగ్గిరెడ్డి నాగార్జునరెడ్డి, క్రీడాకారులకు భోజనదాతలు అంబవరపు శ్రీనివాసరెడ్డి, సూరిపోగు ఆర్.ఆంథోనీ(సర్పంచ్) కల్పిస్తున్నట్లు పాల్గొను క్రీడాకారులు 12వతేది సాయంత్రంలోపు ప్రవేశరుసుం 500 రూపాయలు చెల్లించి నమోదు చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. వివరాలకు సూరిపోగు ఆంథోనీ 9850030771,వై.పిచ్చయ్య 9492717013 ఫోన్‌నెంబర్లను సంప్రదిం చగలరని నిర్వాహకులు తెలిపారు.

## ప్రకాశంతో ఉంటేనే దర్శి అభివృద్ధి



మొదటి పేజీ తరువాయి

మీదుగా శ్రీనివాస్‌నగర్ వరకు ఆదేశాలు జారీ చేశారు. డిప్యూటీ పవన్‌కళ్యాణ్ ఆదేశాలతో మొత్తం దర్శి నియోజకవర్గానికి మూడు కోట్ల నాలుగు లక్షల రూపాయలతో బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తూ జిల్లా ఉపాధి హామీ ప్రాజెక్టు డైరెక్టర్ గంగవరపు జోసఫ్‌కుమార్‌కు ఆదేశాలు జారీచేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను దర్శి నియోజకవర్గంలో పర్యటించాలని కోరగా తప్పక వస్తానని హామీ ఇచ్చినట్లు డాక్టర్ లక్ష్మీ తెలిపారు.

**నెమలయ్యకు సీఎం భరోసా**

కురిచేడు మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర సాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పిడతల నెమలయ్యకు చెందిన పాత సామాన్ల గూడౌన్ ఇటీవల అగ్నికి ఆహు తైందని, ప్రభుత్వపరంగా ఆర్థికసాయం అందించాలని సీఎం చంద్రబాబును కోరగాదీనిపై సీఎం ప్రభుత్వ పరంగా నెమలయ్య కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. డాక్టర్ లక్ష్మీ తో పాటు కురిచేడు మండల టిడిపి అధ్యక్షులు, రాష్ట్ర సాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పిడతల నెమలయ్య టిడిపి సీనియర్ నాయకులు, మాజీ కురిచేడు మండల టిడిపి అధ్యక్షులు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు కాట్రాజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మంచి విద్యతో విద్యార్థులకు బంగారు బాట



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర విద్యారంగంపై ఒక ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి విద్యార్థి విద్యా విధానం మెరుగు పర్చడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారు.అందులో భాగంగానే పదవ తరగతి విద్యార్థులు పై ఇంకా శ్రద్ధ చూపిస్తూ ప్రతి విద్యార్థి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని 100 రోజుల యాక్షన్ ప్లాన్ స్టడీ వేళలను ఏర్పాటు చేశారు. అందులో భాగంగానే బుధవారం పుల్లలచెరువు మండల విద్యాశాఖ అధికారిని ఇందిరాప్రసాద్ మర్రివేముల హై స్కూల్ నందు విద్యార్థుల స్టడీ పరిశీలించి గాలపాలెం,యం ఎర్రబాలెం పాఠశాలను పర్యవేక్షించారు.పదవ తరగతి ప్రతి విద్యార్థి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ ఉన్నారు.

# 9న బల్లికురవలో ప్రారంభోత్సవాల సందడి

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల సందడి ఆరంభం కానుంది. రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక శ్రద్ధ చూపిన కారణంగా దశాబ్దాల తరబడి పరిష్కారానికి నోచుకొని పలు సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించింది. ఉదయం 11 గంటలకు రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,రహదారులు భవనాల శాఖ మంత్రులు జనార్దన రెడ్డి లు బల్లికురవ మండలంలో,పర్యటించనున్నట్లు క్లస్టర్ ఇంచార్జ్ మలినేని గోవిందరావు,మండలం పార్టీ అధ్యక్షులు దూళిపాళ్ల హనుమంతరావు లు బుధవారం తెలియజేశారు. ఇందుకోసం బల్లికురవ కూడలిలోని ఎన్టీఆర్,గొట్టిపాటి ల విగ్రహాలు సర్వాంగ సుందరంగా ముస్తాబుతున్నాయి. 11 గంటలకు ప్రారంభమయ్యే మంత్రుల కార్యక్రమాలలో ఐదు దశాబ్దాలకు పైగా పరిష్కారానికి





నోచుకొని అద్దంకి బ్రాంచి నాల్ పై 32 మైలు వద్ద రెండు కోట్ల వ్యయంతో నిర్మించిన హై లెవెల్ వంతెన,కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో 1.70 కోట్లతో నిర్మించిన అదనపు తంగతి గదుల ప్రారంభోత్సవం,12 కోట్ల వ్యయం తో నిర్మించనున్న బల్లికురవ,నాగరాజు పల్లి రహదారి శంకుస్థాపన,స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతన భవన ప్రారంభోత్స వం, కొత్తపాలెంలో సీసీ రోడ్ల ప్రారంభం,బల్లికురవ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ,కార్యక్రమాలు కొనసాగనున్నట్లు వారు వివరించారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి పార్టీ నేతలు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు,నాయకులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రారంభోత్సవ కార్యక్రమాలు సందర్భంగా ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. ఏబీసీ వంతెనకు ఇరువైపులా తారు రోడ్డు నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి.



## కమ్యూనిటీ వైద్యశాలను సందర్శించిన ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలను కనిగిరి శాసనసభ్యులు,ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బుధవారం తనిఖీ చేశారు .అక్కడ అందుతున్న వైద్యసేవలగురించి ,రోగులకు అందుతున్న వైద్యం, సదుపాయాల గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న డయాలిసిస్ కేంద్ర పనుల పురోగతిని మరియు ఏర్పాటు చేయవలసిన సదుపాయాలను పరిశీలించారు .సంబంధిత సెంటర్ మేనేజర్ మరియు కాంట్రాక్టర్లకు తగు సూచనలు చేశారు.



## యూరియా మాత్రమే ఇవ్వాలి

దర్శి, మేజర్‌న్యూస్: యూరియా రిటైల్ డీలర్స్ కు ఇచ్చేటప్పుడు లింక్ ప్రొడక్ట్స్ వద్దని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. శ్రీనివాసరావు కోరారు.మండలం లోని రెండు హోల్ సేల్ ఎరువుల షాపులను జిల్లా వ్యవసాధికారి యస్. శ్రీనివాసరావు, టెక్నికల్ ఏ ఓ వేణు పరిశీలించారు.శ్రీ రఘవేంద్ర ట్రేడర్స్, శ్రీ శ్రీనివాస ఫర్టిలైజర్స్,రాజంపల్లి హోల్ సేల్ షాపులను పరిశీలించి, యూరియా ని రిటైల్ డీలర్స్ కి ఇచ్చేటపుడు లింక్ ప్రొడక్ట్స్ ఇవ్వవద్దని, వ్యవసాయ కమీషనర్ కూడా కంపెనీ లు, హోల్ సేల్ డీలర్స్ కి లింక్ ప్రొడక్ట్స్ ఇవ్వకుండా కేవలం యూరియా ను మాత్రమే ఇవ్వాలని ఆదేశించటం జరిగిందన్నారు.రైతులకు యూరియా ను అధిక ధరలకు అమ్మకూడదని, అలా అమ్మిన యెడల రైతులు.. 8331057116 ఈ నెంబర్ కి కాల్ చేసి వివరాలు తెలిపిన వారి పై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి హెచ్చరించారు. కార్యక్రమంలో మండల వ్యవ సాయ అధికారి. రాధ వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## ఆలిండియా మాస్టర్ అథ్లెటిక్స్‌లో వేటపాలెం దంపతుల సత్తా





వేటపాలెం, మేజర్‌న్యూస్: హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జనవరి 6, 7 తేదీలలో నిర్వహించిన ఆల్ ఇండియా మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో వేటపాలెంకు చెందిన గాత్రం ఉమామహేశ్వరరావు, వెంకటలక్ష్మి దంపతులు విశేష ప్రతిభను ప్రదర్శించి పతకాల పంట పండించారు. 45 ప్లస్ విభాగంలో పాల్గొన్న గాత్రం ఉమామహేశ్వరరావు ట్రిపుల్ జంప్, 4ఇ100 మీటర్ల రిలే పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాలు సాధించారు. అలాగే 800 మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్‌లలో ద్వితీయ స్థానాలు పొందారు. ఒంగోలు మహిళా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఆయన భార్య గాత్రం వెంకటలక్ష్మి లాంగ్ జంప్, 4ఇ100 మీటర్ల రిలేలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాలు గెలుచుకోగా, 100 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం, షాట్‌పుట్‌లో తృతీయ స్థానం సాధించారు. ఈ ఘన విజయాలతో థాయిలాండ్‌లో జరగనున్న అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు ఇరువురు ఎంపిక కావడం విశేషం. ఈ సందర్భంగా వేటపాలెం ప్రాంత ప్రజలు, క్రీడాభిమానులు, క్రీడా సంఘాల ప్రతినిధులు దంపతులను అభినందించారు. భవిష్యత్తులో వారు మరిన్ని అంతర్జాతీయ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



## చిన్న కండ్లగుంట, తాటాకులపాలెంలో 'పొలం పిలుస్తుంది'

కొండపి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిన్న కండ్లగుంట, తాటాకులపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని బుధవారం వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి యం.మాల్యాద్రి అధ్యక్షత వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటను పరిశీలించి ఆకు ముడతను గమనించిడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి.కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు పి.పాండు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## మండల విద్యాశాఖ అధికారులకు సన్మానం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల విద్యాశాఖ అధికారులు అశ్విని కుమార్, నాగభూషణ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మాల ఉద్యోగులు మాల మహానాడు అధ్యక్షులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాల ఉద్యోగుల జేఏసీ జి. శామ్యూల్ రాజ్, పి.కృపా రక్షక్, టెంట్ హౌస్ దాస్, యం.నెమలిగుండం, జె.యెహోవాన్ రాజ్, సిహెచ్. రాబర్ట్, బి.కృష్ణ, యం.యేసు రత్నం, జి.ఓబుల్, యం.సునీల్, ఎం.సురేష్, ఎం.శ్రీకాంత్, పల్లె ప్రతాప్, జి.సంగీతరావు, యస్.వరప్రసాద్, పి.రాజశేఖర్, జె.అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాలపై అవగాహన

రాచర్ల, మేజర్‌న్యూస్: గిద్దలూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకోటయ్య, రాచర్ల సబ్ ఇన్స్పెక్టర్ పి. కోటేశ్వరరావు రాచర్ల మండలం రంగారెడ్డిపల్లె క్రాస్ రోడ్డు దగ్గర వాహనదారులతో కలసి వాహనదారులకి, ప్రజలకి హెల్మెట్ ప్రాముఖ్యత గురించి, రోడ్డు మీద ప్రయాణించేటపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, రోడ్డు ప్రమాదాల గురించి ప్రజలకి అవగాహన కల్పించటం జరిగింది.

## కలెక్టర్ కార్యాలయం ఏర్పాట్లు పరిశీలించిన జెసి

సూర్య ప్రతినిధి, మార్కాపురం, మేజర్ న్యూస్: మార్కాపురం జిల్లా తర్లుపాడు రోడ్డు గల నూతన జిల్లా కార్యాలయాన్ని బుధవారం జాయింట్ కలెక్టర్ రోనంకి గోపాలకృష్ణ జిల్లా కార్యాలయాల ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. నూతన జిల్లా కార్యాలయాలు మరో వారం పది రోజుల్లో పూర్తి అవుతాయని ఇక్కడ నుంచి జిల్లా కార్యాలయాల పరిపాలన మొదలవుతాయి అని తెలిపారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి మండల రెవెన్యూ అధికారి చిరంజీవితో పాటు పలు అధికారులు పాల్గొన్నారు.



## 10 నుంచి గట్టుమీద పల్లెలో కబడ్డీ పోటీలు

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని గట్టుమీద పల్లెలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈ నెల 10 నుండి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలు జి కె సి మెగా టోర్నమెంట్ కబడ్డీ పోటీలు నియోజకవర్గస్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి ప్రైజ్ 25000 రెండో ప్రైజు 20,000 మూడో ప్రైజు 15 000 గా నిర్ణయించి విజేతలకు అందజేయనున్నట్లు నిర్వా హకులు తెలిపారు. ఈనెల 8 లోపు ఎంట్రీ ఫీజు 600 చెల్లి ంచి పేర్లు నమోదు చేయించుకోవాలని కోరారు ఇతర వివరాలకు 9050490614, 7287804208, 934719 22 83 నంబర్ లను సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

## కూటాగుండ్లలో విలేజ్ హెల్త్ క్లినిక్ శంకుస్థాపన

హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని కూటాగుండ్ల గ్రామంలో నిర్మించనున్న విలేజ్ హెల్త్ క్లినిక్ పనులకు శంకుస్థాపన కార్యక్రమం గ్రామ పార్టీ అధ్యక్షుడు దేవి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,డాక్టర్ దార్ల సందీప్ కుమార్ లు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూకూటమి ప్రభుత్వం వైద్యరంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు చేరువ చేసేందుకు విలేజ్ హెల్త్ క్లినిక్లను ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. విలేజ్ హెల్త్ క్లినిక్ ద్వారా ప్రాథమిక వైద్యం, తల్లి–శిశు సం రక్షణ, సాధారణ పరీక్షలు,మందుల అందుబాటు వంటి సేవలు గ్రామస్థాయిలోనే లభిస్తాయని పేర్కొన్నారు. ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, సకాలంలో చికిత్స పొందే అవకాశం కలుగుతుందని, తద్వారా ప్రజల ఆరోగ్యం మరింత మెరుగుపడుతుందని ఆయన అన్నారు. ఈ హెల్త్ క్లినిక్ గ్రామ ప్రజలకు ఆరోగ్య భద్రతను మరింత బలోపేతం చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షులు చీకటి వెంకటసుబ్బయ్య, మండల యూనిట్ కన్వీనర్ దేవి రెడ్డి రాజారామిరెడ్డి, దొడ్డిచింతల గ్రామ సర్పంచ్ సాని కొమ్ము బ్రహ్మారెడ్డి, సీతారాంపురం గ్రామ పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము వెంకటేశ్వర రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## నల్లగండ్లలో పాసు పుస్తకాల పంపిణీ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నల్లగండ్ల గ్రామంలో పట్టాదారు పాసు పుసకాల పంపిణీ కార్యక్రమం బుధవారం తాసిల్దార్ షేక్ నాగుల్ మీరా అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మనభూమి మన హక్కు రాజముద్రతో కూడిన పాసుపుస్తకాల పంపిణీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుందని ఈ అవకాశాన్ని మండలంలోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య కనిగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు బలసాని కోటయ్య, సింగిల్ డైరెక్టర్ వేసపోగు రాజేష్, సుమిత్ర తిరుపతి రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



# మంత్రి స్వామి టీచర్‌గా మారినవేళ

### తాటాకుపాలెంలో ప్రభుత్వ పాఠశాల సందర్శన

### విద్యార్థులకు పాఠాలు బోధించిన మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి

కొండేపి, మేజర్‌న్యూస్ : నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం, పాలనాపరమైన అంశాల్లో తీరిక లేకుండా ఉండే రాష్ట్ర సాంఘిక సంక్షమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి బుధవారం ఓ పాఠశాలలో ఉపాధ్యాయునిగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. బుధవారం ప్రకాశం జిల్లా కొండపి మండలం తాటాకులపాలెం మంత్రి పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి స్వయంగా చాక్ పీస్ చేతబట్టి తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించి పలువురు విద్యార్థులను ప్రశ్నలడిగారు. అనంతరం ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని కష్టపడి చదివి తల్లిదండ్రులు కలలు నెరవేర్చాలన్నారు. కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు అందిస్తున్నామన్నారు. విద్యా శాఖలో మంత్రి లోకేశ్ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని మన రాష్ట్ర విద్యా వ్యవస్థను దేశానికే ఆదర్శంగా లోకేశ్ తీర్చిదిద్దుతున్నారని మంత్రి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు.

# రామాయపట్నం పోర్టు పనులు వేగవంతం చేయాలి

### ఇప్పటకే 80 శాతం మొదటి విడత నిర్మాణ పనులు పూర్తి - పోర్టు పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు





కందుకూరు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లాకు తలమానికంగా మారనున్న రామాయపట్నం పోర్ట్ మొదటి విడత నిర్మాణ పనులు దాదాపు 80 శాతం పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. బుధవారం ఆయన రామాయపట్నం పోర్టును సందర్శించారు. పోర్టు నిర్మాణ పనులు, భూ సేకరణపై సంబంధిత అధికారులతో తొలుత కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీతో కలిసి ఆయన సమీక్షంచారు. ఆయా పనులలో పురోగతిని అధికారులు, పోర్టు నిర్మాణ కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టరుకు వివరించారు. పనులు త్వరగా పూర్తయ్యాలా చర్యలు తీసుకోవాలని వారిని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం సముద్రంలోకి వెళ్లి బెర్తుల పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన జిల్లాల పునర్విభజనలో భాగంగా కందుకూరు డివిజన్ పరిధిలోని కందుకూరు, గుడ్లూరు, ఉలవపాడు, లింగసముద్రం, వలేటివారిపాలెం 5 మండలాలు ప్రకాశం జిల్లాలో కలవడంతో అందులో భాగంగా నిర్మాణంలో ఉన్నటువంటి రామాయపట్నం పోర్టు కూడా ప్రకాశం జిల్లా పరిధిలోకి రావడం జరిగిందన్నారు. రామాయపట్నం పోర్టు పనుల పురోగతిని పరిశీలించేందుకు మొదటిసారిగా రావడం జరిగిందన్నారు. పోర్టు పనులపై జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేస్తూ పోర్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ కూడా దాదాపు పూర్తి కావడం జరిగిందన్నారు. పోర్టు నిర్మాణం త్వరగా పూర్తి చేసేందుకు ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని, రెవెన్యూ అధికారులు ఇక్కడ అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. అనంతరం నిర్వాసిత ప్రజలకు తెట్టులో నిర్మించిన పునరావాస కాలనీని కలెక్టర్ సందర్శించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట కోర్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజశేఖర్, నవయుగ కాంట్రాక్టర్ కంపెనీ ప్రతినిధి నారాయణ, మ్యారీ టైమ్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివరాం, బీపిసిఎల్, ఇండోసోల్ కంపెనీల ప్రతినిధులు, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## 9న ఎంపి మాగుంట ఒంగోలు పర్యటన



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి 9, 10 తేదీల్లో పర్యటన వివరాలను కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 8 గంటలకు ఒంగోలు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 11 గంటలకు అన్నవరప్పాడులోని ఇళ్ళు నిర్మించిన రైల్వే స్థలానికి మార్కెట్ విలువ నిర్ణయంపై కలెక్టర్ కార్యాలయం సమావేశంలో పాల్గొం టారు. మధ్యాహ్నం కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. 3.30 గంటలకు పొదిలి మండలం ఓబులక్కపల్లిలో కంచి కామకోటి శంకర విద్యాలయ వార్షిక ఆటల్లో పాల్గొంటారు. 6.30 గంటలకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10న ఉదయం 8 గంటలకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 11 గంటలకు ఒంగోలులో పివిఆర్ బాలుర మునిసిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో పాత విద్యార్థులు నిర్వహించు శతాబ్ది ఉత్సవాలలో పాల్గొంటారు. మధ్యాహ్నం మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. రాత్రి 7.30 గంటలకు ఒంగోలులో చెరువుకొమ్ముపాలెం గ్రామంలోని శ్రీసరస్వతి జూనియర్ కాలేజీ వార్షిక దినోత్సవం, జల్సా వేడుకల్లో పాల్గొంటారని తెలియజేశారు.



ఢిల్లీలో పార్లమెంట్ హాలులో గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్షలో కమిటీ సభ్యులు, అధికార ప్రతినిధులు పాల్గొన్నారు.

# సిగరెట్లపై భారీ పన్ను పెంపును పునఃసమీక్షించాలి

### మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు పొగాకు రైతులు విజ్ఞప్తి

### సీఎం దృష్టికి విషయాన్ని తీసుకెళ్తామని మంత్రి హామీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సిగరెట్లపై భారీ పన్ను పెంపును వెంటనే పున:సమీక్షించాలని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పొగాకు రైతులు రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు విజ్ఞప్తి చేశారు. ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు చెందిన ఫ్లూ క్యూర్డ్ వర్జీనియా పొగాకు రైతులు డిసెంబర్ 31, 2025న ప్రకటించిన సిగరెట్లపై భారీ ఎక్సైజ్ పన్ను పెంపును వెంటనే పునఃసమీక్షంచాలని వినతి అందజేశారు. అకస్మాత్తుగా పన్ను పెంచడంతో డిమాండ్ తగ్గి, ధరలు పడిపోయే ప్రమాదం ఉందని, దీనివల్ల రైతుల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటుందని హెచ్చరించారు. ఆల్ ఇండియా ఫార్మర్ అసోసియేషన్స్ సమాఖ్య ప్రతినిధులు, అధ్యక్షుడు పి.ఎస్.మురళీబాబు, వి.వర ప్రసాద్, పి.బద్రిరెడ్డి మాట్లాడుతూ సుమారు 60 శాతం కంటే ఎక్కువగా అంచనా వేయబ డుతున్న ఈ పన్ను పెంపు వల్ల పొగాకు సాగు ఆర్థికంగా లాభసాటిగా ఉండదని తెలిపారు. ఉత్పత్తి ఖర్చు కంటే తక్కువ ధరలు రావచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. 2014-15లో కూడా పన్ను పెంపు కారణంగా పరిశ్రమల కొనుగోళ్ళ తగ్గి, పొగాకు ధరలు భారీగా పడిపోయిన విషయాన్ని గుర్తు చేశారు. అప్పుడు రైతులను కాపాడేందుకు ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సి వచ్చిందని తెలిపారు. ప్రస్తుత పెంపు అప్పటితో పోలిస్తే మరింత తీవ్రమైందని, దీని ప్రభావం కూడా ఎక్కువగా ఉండే అవకాశం ఉందన్నారు. భారతదేశంలో సంవత్సరానికి సుమారు 325 మిలియన్ కిలోల ఎఫ్‌సివి పొగాకు ఉత్పత్తి అవుతుందని, అందులో పెద్ద భాగం దేశీయ సిగరెట్ పరిశ్రమలో వినియోగం అవుతుందని రైతులు తెలిపారు. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా అధిక సరఫరా కారణంగా ఎగుమతులు ఒత్తిడిలో ఉన్నాయని, దేశీయ డిమాండ్ కూడా తగ్గితే పెద్ద మొత్తంలో పొగాకు నిల్వలు మిగిలిపోతాయని, రైతులను కష్టాల్లోకి నెట్టేస్తుందని హెచ్చరించారు. రైతులతో చర్చల అనంతరం సీఎంకు తెలియ జేసి, పొగాకు రైతుల ప్రయోజనాలకు చర్యలు తీసుకునేలా చూస్తానని హామీ ఇచ్చారు.





## ‘సుపరిపాలన - తొలిఅడుగు’లో కార్యకర్తల సేవలు అభినందనీయం

### ప్రశంసా పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ‘సుపరిపాలన - తొలిఅడుగు’ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించి, ప్రజల్లో చైతన్యం కల్పించిన కార్యకర్తలను ఉత్తమ కార్యకర్తలను ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ అభినందించారు. బుధవారం నగరంలోని టీడీపీ కార్యాలయంలో ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేసి సత్కరించారు. భవిష్యత్తులో మరింత చురుగ్గా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని నాయకులు, కార్యకర్తలకు శాసనసభ్యులు జనార్దన్ నిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు ఉన్నారు.

## రూ. కోటి నిధులతో అభివృద్ధి పనులకు గూడూరి శంకుస్థాపనలు



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద బొమ్మలాపురంలో పలు అభివృద్ధి పనులకు యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు బుధవారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఎర్రగొండపాలెం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకువెళ్తామని, కూటమి ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తుందని తెలిపారు. పెద్ద బొమ్మలాపురం గ్రామ ప్రజల చిరకాల కోరిక అయిన అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసన్నదేవి, తహసీల్దార్ సిహెచ్. అశోక్‌కుమార్ రెడ్డి, పంచాయతీరాజ్ డిఇ సుబ్బారెడ్డి, ఎంఈఓ బి.మస్తాన్‌నాయక్, షేక్‌మాబు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు, ఏరువా మల్లికార్జునరెడ్డి, జనసేన మండల అధ్యక్షులు కేతి వెంకటమోహనమురళి, సొసైటీ ఛైర్మన్ బట్టు సుధాకర్‌రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి తంగిరాల అశోక్‌రెడ్డి, రావికింది సుబ్బరత్నం, దొడ్డ శేషాద్రి, చంటి దేసు, నాగేంద్రబాబు, కొప్పుల సుబ్బారెడ్డి, అమ్మిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, అమ్మిరెడ్డి మల్లారెడ్డి, చిట్టి శివారెడ్డి, కడిమెట్ల శ్రీనివాస్‌యాదవ్ అధికారులు , నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో కార్డెన్ అండ్ సెర్చ్‌లు: ఎస్పీ ఉమామహేశ్వర్

సూర్యప్రతినిధి, బాపట్ల

చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయడమే లక్ష్యంగా జిల్లాలో కార్డెన్ అండ్ సెర్చ్‌లు నిర్వహిస్తున్నామని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం వేకువ జాము నుండి బాపట్ల జిల్లా, చీరాల 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామ్‌నగర్ న్యూ కాలనీ, మొగిలి రంగయ్య కాలనీ, ఆదినారాయణపురం ప్రాంతాల్లో పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్‌లు నిర్వహించారు. చీరాల డీఎస్పీ ఎం.డి. మోయిన్ ఆధ్వర్యంలో చీరాల 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామ్‌నగర్ న్యూ కాలనీ, మొగిలి రంగయ్య కాలనీ, ఆదినారాయణపురం ప్రాంతాల్లో నిర్వహించిన కార్డెన్ అండ్ సెర్చ్‌లో చీరాల 1 టౌన్, చీరాల 2 టౌన్, చీరాల రూరల్ సర్కిల్, ఇంకొల్లు సర్కిల్



సీఐలు ఎస్. సుబ్బారావు, బి.నాగభూషణం, పి. శేషగిరి, వై.వి. రమణయ్యలు, చీరాల 1 టౌన్, చీరాల 2 టౌన్, చీరాల రూరల్, ఇంకొల్లు, చిన్నగంజాం, కారంచేడు పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, సీసీఎస్ పోలీస్ సిబ్బంది, చీరాల సబ్ డివిజన్ పరిధిలోని మొత్తం 150 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో సరైన ధ్రువపత్రాలు లేని 14 ద్విచక్ర వాహనాలను, 2 ఆటోలను సీజ్ చేశా రు. నాటు సారా తయారీకి భూమిలో గుంతలు తీసి దాచి ఉంచిన సుమారు 100 లీటర్ల బెల్లం ఊటను గుర్తించి వెలికితీసి ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా చీరాల డీఎస్పీ మాట్లాడుతూ సమాజంలో గంజాయి, మాదక ద్రవ్యాలు, నాటు సారా వల్ల కలిగే నష్టాల గురించి ప్రజ లకు అవగాహన కల్పిం చారు. వాటి నిర్మూ లనకు ప్రజలు సహకరిం చాలని తెలిపారు. నేరాల్లో ఉపయోగించిన వాహనాలను, దొంగిలి ంచబడిన వాహనాలను గుర్తించేందుకు కార్డెన్ అండ్ సెర్చ్‌లు నిర్వహి ంచడం జరుగుతుందన్నారు.



## 11న సెటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్

కారంచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కారంచేడులోని రామానాయుడు ఇండోర్ స్టేడియం నందు ఈనెల 11వ తారీఖున బ్యాడ్మింటన్ కమిటీ ,ఫ్రెండ్స్ యూత్ సహకారంతో షటిల్ బ్యాడ్మింటన్ డబుల్స్ టోర్నమెంట్ 2026 నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. మొదటి బహుమతిగా 15,116, రెండో బహుమతి 8,116, మూడో బహుమతి 5,116, నాలుగో బహుమతి రూ.3,116, ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఎంట్రీలు ఎంట్రీ ఫీజులు చెల్లించవలసిన వారు పదో తారీకు మధ్యాహ్నం 12 గంటల లోపు చెల్లించాలని కోరారు. పూర్తి వివరాలకు కమిటీ వారిని సంప్రదించాలని అన్నారు.



## సీడ్ క్యాపిటల్‌పై ఒకరోజు శిక్షణ

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు మండల సమైక్య కార్యాలయం నందు ఇంకొల్లు, కొరిశపాడు, జె. పంగులూరు మండలాలు కు " సీడ్ క్యాపిటల్ మరియు ఉద్యమి ఆధార్ రిజిస్ట్రేషన్" కార్యక్రమం పై ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. విత్తన మూలధనం (సీడ్ క్యాపిటల్) అంటే ఏమిటి, మహిళా సంఘాలు సభ్యులు ఏవిధంగా ఉపయోగించుకొని ఆర్థికం గా బలోపేతం కావాలని శిక్షణ ఇచ్చారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు గురించి రవీంద్ర అవగాహన కల్పించారు. డి. ఐ .సి జి. రామకృష్ణ మాట్లాడుతూ ఉద్యమి ఆధార్ ఏవిధం గా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి, సూక్ష్మ,చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు గురించి వివరించుట జరిగింది. ఈ కార్యక్రమం లో డి.పి.ఎం సీడ్ క్యాపిటల్ ప్రమీల, ఏ.పి.ఎం ఎల్.హెచ్ కె.రవీంద్ర, ఏ.పి.ఎంలు అనురాధ, ఎస్. మాణిక్యరావు, సి సి లు, ఎం.ఎస్. ఎ లు, వి.ఓ. ఎ లు, సీడ్ క్యాపిటల్ లబ్దిదారులు పాల్గొన్నారు.

# పేద గిరిజన కుటుంబాలకు రోటరీ చేయూత



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం స్థానిక రైలుపేట రాజీవ్ గాంధీ కాలనీ దిబ్బల మీద నివాసము ఉంటూ చిన్న చిన్న పనులు చేసుకుంటూ, చాలీచాలని డబ్బులతో జీవనం సాగిస్తున్న పేద గిరిజన కుటుంబాలను చూసి వారికి ఈ చలికాలం రగ్గులు అందజేయాలని తలంపుతో బుధవారం రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు ఉపేంద్ర గుప్తల సౌజన్యంతో వారికి రగ్గులను అందజేయటం జరిగింది. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ బాపట్ల పట్టణంలో ఉన్నటువంటి రాజీవ్ గాంధీ కాలనీ దిబ్బల మీద నివసిస్తున్న పేద గిరిజనులు వారి వృత్తి రీత్యా కాళీ ప్లాస్టిక్ డబ్బాలు చిత్తు కాగితాలు రోజు ఏరుకుంటూ జీవనం సాగిస్తూ ఉంటారని వీరికి ఈ చలికాలంలో కనీసం కప్పుకొనుటకు సరియైన దుప్పటి లేక ఇబ్బంది పడటం చూసి రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల మాజీ అధ్యక్షులు ఇద్దరం కలిసి వీరికి చలికి తట్టుకునే విధంగా రగ్గులను ఇవ్వడం జరిగిందని కానీ వీరు ఈ రగ్గులను తీసుకొని ఉపయోగించు కోవాలని ఇటువంటి వారికి ఇంకా ఏమైనా సహాయం కావాలన్నా మా రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల ముందు ఉంటుందని ఆయన తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, సీనియర్ సభ్యులు సుధీర్ కుమార్, స్థానికులు బండి శ్రీనివాసరావు మరియు తదితర సభ్యులు పాల్గొన్నారు.



## ఎన్‌సిసి క్యాంప్‌లో పోలీస్ అవగాహన

చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చీరాల VRS & YRN ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న CATCVI NCC క్యాంప్‌లో శక్తి బృందం అవగాహన కార్యక్రమం నిర్వహించింది.మహిళా శక్తి యాప్, గుడ్ టచ్‌బ్యాడ్ టచ్, డ్రగ్స్ నివారణ, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియ మాలపై విద్యార్థులకు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా శక్తి బృందం ఎస్సై ఏ. హరిబాబు, పీసీ కె. సుబ్బారావును ఎన్సీసీ అధికారులు సన్మానించారు.



## చీరాల మండలంలో పొలం పిలుస్తుంది

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మండలం తోట వారిపాలెం మరియు బోయినవారిపాలెం గ్రామాల్లో బుధవారం వ్యవసాయఅధికారులు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీమతి పి నిర్మలాదేవి మాట్లాడుతూ మినుము పంటలో బూడిద తెగులు అక్కడక్కడ ఉన్నది. దీని నివారణకు షామ్‌ఎక్రేవ్ ంబశ్రీ–జూష్ట్రబత్ 3న్రవ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఉధృతి ఎక్కువైనప్పుడు Azalystrobin లీటరు నీటికి 1ఎం.లీ కలిపి పిచికారి చేయవలసినదిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు నీలిమ జ్యోతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులపై సమావేశం

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వికసిత్-జి రామ్ జి 2026సం ఉపాధి హామీ పనులను గుర్తించి కూలీలకు సకాలంలో పనులు కల్పించే విధంగా కృషి చేయాలని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి సూచించారు. ఈ సందర్భంగా బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మండలం లోని అన్ని గ్రామ పంచాయితీ ఫీల్డ్ అసిస్టెంట్లతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పనులను గుర్తించి జాబ్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తికి పనులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఏపీ వో జయచందర్, టి ఏ జాఫర్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# శెనగలో సస్యరక్షణ పాటిస్తే అధిక దిగుబడులు

ఇంకొల్లు, మేజర్‌న్యూస్:శనగ సాగు లో సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చని ఇంకొల్లు మండల వ్యవసాయాధికారిణి ఎం.మే రమ్మ సూచించారు. ఇంకొల్లు మండ లంలోని ఇడుపులపాడు, పూసపాడు గ్రామాలలో పొలం పిలుస్తోంది



కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మేరమ్మ మాట్లాడుతూ శనగ పైరులో కుంకుమ తెగులు నివారణ, ఎండు తెగులు నివారణ గురించి రైతులకు వివరించారు. ఎరువుల యాజమాన్య పద్ధతుల గురించి తెలియజేశారు. శనగ పైరుకి 8 కేజీల నత్రజని, 20 కేజీల భాస్వరం సరిపో తుందని అదనంగా ఎరువులు వేయటం వలన భూమి చౌడుబారి జింక్ లోపం కలుగుతుం దన్నారు. రైతులందరూ పండించిన పంటని మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయుటకు పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని సూచి ంచారు. గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా పంట నమోదు చేసే కార్యక్రమంలో రైతు లకు మూడు రకముల మెసేజ్లు ఫోన్ కి వెళతా యన్నారు. ఒకటి రైతుకి వారి యొక్క పొలంలోని ఏ సర్వే నంబరులో పంట నమోదు కార్యక్రమం జరుగుతుందో తెలియజేయడం, రెండవది ఏ పైరులో పంట నమోదు చేశారో తెలియజేయడం, మూడవది రైతుకి గ్రామ వ్యవ సాయ సహాయకులు చేసిన పంట నమోదు తప్పనిపించినట్లయితే వెంటనే గ్రీవెన్స్ నమోదు చేయవచ్చు అని సూచించారు. రైతులందరూ తమ యొక్క గ్రామ వ్యవసాయ సహాయకులను సంద్రించి రైతు యాప్ ను డౌన్లోడ్ చేసుకో వాలని మేరమ్మ కోరారు. కార్యక్రమంలో ఇడుపు లపాడు గ్రామ వ్యవసా య సహాయకులు కట్టా నవీన్, పూసపాడు ఇన్చార్జి గ్రామ ఉద్యాన సహా యకులు మధుకిషోర్, రైతులు పాల్గొన్నారు.



## ప్రారంభమైన రీ సర్వేతో రైతుల్లో ఆశలు

యద్దనపూడి , మేజర్ న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లో భూముల సమస్యల కు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే కార్యక్రమాన్ని బుధవారం మండలంలో అనంతవరం గ్రామములో ప్రారంభి ంచారు. భూముల హద్దులు స్పష్టంగా నిర్ణయించడం, రికార్డులు ఆధునీకరి ంచడం ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందని రీ సర్వే వల్ల భూ వివా దాలు తగ్గుతాయని, బ్యాంకు రుణాలు పొందడం సులభతరం అవుతుం దని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పుడు స్పష్టమైన కొలతలు వస్తే రైతులకు భద్రత కలుగుతుందన్ని ఈ సందర్భంగా రైతులు తమ అభిప్రా యాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు మండల రేవిన్యూ అధికారులు, టిడిపి నాయకులు గుదే తారక రామారావు, కొరిటాల వంశీకృష్ణ,డీటీ విష్ణు, వీఆర్వో షేషు బాబు, విఆర్ఓ మేరీ పావని, సర్వేర్ అన్వర్ భాష, అపర్ణ, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ సంబంధిత అమ్మకాలు నిలిపివేయాలి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్లాస్టిక్ అమ్మ కాలు నిలిపివేసి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని డిప్యూటీ ఎంపిడివో కుమారస్వామి సూచించారు. ఈ సందర్భంగా నిజాంపట్నం పంచాయితీ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో గ్రామంలో ఉన్న ఫ్యాన్సీ షాపులు, నిత్యవసర వస్తువుల దుకాణాల



యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మీ షాపులలో అమ్మకాలు సాగిస్తున్న ప్లాస్టిక్ సంబంధిత వస్తువులు క్యారీ బ్యాగులు, డిస్పోజ్ గ్లాసులు, వంటి ప్లాస్టిక్ తో తయారు చేసిన బాటిల్స్ అంటే కొబ్బరి నీళ్లు ప్లాస్టిక్ బాటిల్స్ లాంటివి అమ్మకాలు నిలిపివేసి అధికారు లకు సహకరించాలని ఆమె చెప్పారు. అలా ఎవరై నా చట్టవిరుద్ధంగా అమ్మకాలు కొనసాగినట్లయితే వారి షాపులు లైసెన్సులు రద్దుచేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు, షాపు యజమానులు, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## ముగిసిన ధనుర్మాస జయంతి ఉత్సవాలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసి ఉన్న శ్రీ షిరిడి సాయి.. శ్రీదత్తాత్రేయ స్వామి వారి ఆలయంలో ధనుర్మాస జయంతి ఉత్సవాలు మరియు 81వ వార్షికోత్సవం బుధవారం నాటికి నాటికి ఆరవ రోజుకు చేరి ముగిశాయి.ఉదయం స్వామివారికి సుప్రభాతం,కాగడా హారతి నిర్వహించారు. సాయి నాధునకు సుగంధ ద్రవ్యాలతో పంచామృతాలతో ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు.ఈ పూజ లో ఆత్మూరి వాలేశ్వర రావు.. భవాని,తూను గుంట్ల గంగాధరరావు.. శ్రీవాణి దంపతులు పాల్గొని పూజలను నిర్వహించారు. అనంతరం స్వామివారికి మధ్యాహ్న హారతిని సమర్పించారు. సాధనమండలి బ్రహ్మ విద్యాసం ఆధ్వర్యంలో నారాయణ ఉపనిషత్తు,అమృత బింధో పనిషత్తు,గీతా పారాయణ తత్వము సారాంశము నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో నారాయణ సేవ(అన్న ప్రసాద వితరణ)వెయ్యి మందికి నిర్వహించారు.కార్యక్రమాలను దేవాలయ అధ్యక్షులు తమ్మన రమేష్ బాబు,మెంటా సాంబశివరావు, కూరాళ్ళ రవికుమార్,బూర్లే కిరణ్ కుమార్,బట్టు రమేష్ బాబు తదితరులు పర్యవేక్షించారు.



## మొక్కజొన్న పంటలో రసం పీల్చే పురుగుల పట్ల జాగ్రత్త

రేపల్లె, మేజర్‌న్యూస్ : మొక్కజొన్న పంటలో రసం పీల్చే పురుగులు అధికంగా ఉన్నాయని వాటిని అరికట్ట పోతే పంట దిగుబడి తగ్గిపోతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి అవ్వారు మహేష్ బాబు రైతులకు సూచించారు. బుధవారం చాట్రగడ్డ కామరాజుగడ్డ రైతుసేవ కేంద్రాల పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ అపరాలు మొక్కజొన్న పంటలు 20 నుంచి 30 రోజుల దశలో ఉన్నాయని ఎక్కడైతే రసం పీల్చుపురుగులు ఉధృతే ఎక్కువగా ఉన్నచోట ఎకరాకు ఒక లీటర్ నీటికి ఎస్టిమాఫైడ్ మందును 250 గ్రాములు ఎకరాకు లేదా ఇమిడా క్లోప్రిడ్ మందును 250 ఏం ఎల్ ఎకరానికి వాడుకోవాలని మొక్కజొన్న లో పురుగు కొరకు ఇమామెక్టిన్ బెంజోయిట్ 250 గ్రాములు ఎకరాకు అని తెలిపారు. కార్యక్రమంలో విఏఎ లు బిందు, భువనేశ్వరి వీఆర్వోలు లు పంచాయతీ కార్యదర్శి గ్రామ రైతులు పాల్గొన్నారు.



## ఈ పంట నమోదును పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి

నిజాంపట్నం, మేజర్ న్యూస్: మండలంలోని రైతులందరు తప్పనిసరిగా ఈ పంట యాప్ నందు తమ పంట వివరాలను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి చుక్క విజయరాజు రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని కూచినపూడి రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి గ్రామంలో వేసిన మినుము, పెసర పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ఈ పంట నమోదు చేసుకోవడం వలన ప్రభుత్వం నుండి వచ్చే వివిధ రకాల పథకాలను పొందవచ్చు అన్నారు. అందువలన రైతు సోదరులందరూ తప్పనిసరిగా పంట వివరాలు తమ పరిధిలో గల ఆర్ఎస్కే సిబ్బంది ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు.

# విద్యార్థులు చదువుతో పాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



రేపల్లె , మేజర్‌న్యూస్ : విద్యార్థులు చదువుతోపాటు ప్రస్తుతం మారిన అమలులో ఉన్న పలు రకాల చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని రేపల్లె డిఎస్పి ఏ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం రేపల్లె మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై నిర్మూలన. అంతర్జాతీయ యువత దినోత్సవం పై ఉచిత న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు స్థానిక ఉయ్యూరు వారి పాలెం రోడ్డు లోని విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ ఎండి.సాజిద్ పాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో డిఎస్పీ ఆవుల శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు పిల్లలు భద్రత కోసం మహిళల సహాయ డెస్క్ లను శక్తి యాప్ లను ప్రతి విద్యార్థిని డౌన్లోడ్ చేసుకుని ఇన్స్టాల్ చేసుకోవాలని అన్నారు చిన్నపిల్లలపై జరుగుతున్న లైంగిక నేరాలు చట్టం ఫోక్స్ చట్టం గురించి అవగాహన కల్పించారు. బాలికలు 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేసుకోవాలని ఆ విధంగా కాకుండా మైనర్లు గా వివాహం చేసుకుంటే చట్టరీత్యా నేరం కేసులు నమోదు కోర్టులు జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంటుందని అవగాహన కల్పించారు. శక్తి టీం బృందం రేపల్లె డివిజన్ కోఆర్డినేటర్ నగరం ఎస్సై భార్గవ్ మాట్లాడుతూ ప్రస్తుతం పోలీస్ శాఖ అమలు చేస్తున్న పలుచట్టాల గురించి వాటి వలన కలిగే ప్రయోజనాలు నష్టాలు గురించి వివరించారు సైబర్ నేరాలు సోషల్ మీడియా లింకులు క్లిక్కులు ఓపెన్ చేయరాదని వీటి వలన నష్టాలు ఎక్కువ అని ప్రచార బోర్డుల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. నేటి యువత వివేకానందుని స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కళాశాల కరస్పాండెంట్ సాజిద్ పాషా మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు అయితే జీవితాలు పాడైపోయి కుటుంబాలు రోడ్డున పడతాయని గ్రామాలలో తల్లిదండ్రుల పరువు పోతుంది ఆరోగ్యం క్షమిస్తుంది పిచ్చివారై రోడ్లు ఎంత తరుగుతారని ఎవరు మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దు అని సూచించారు. త్రిబుల్ రైడింగ్ బెట్టింగ్ వంటి వాటిని అరికడదాం రోడ్డు భద్రత నియమాలను పాటిద్దాం అంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె మండల పారా లీగల్ వాలంటీర్లు చెన్ను నాగమల్లేశ్వరరావు, రాచ బత్తుల శ్రీనివాసరావు, సయ్యద్ తాహిర్ అహ్మద్,అలా మోషే, పట్టణ ఎస్సై ఎస్ రాజశేఖర్ మహిళ కానిస్టేబుళ్లు ఒకేషనల్ కాలేజ్ డైరెక్టర్ రిజ్వానా కాలేజీ అధ్యాపకులు శశి కుమార్ రవిబాబు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు సమిష్టి కృషి



వేటపాలెం, మేజర్‌న్యూస్ : వేటపాలెం మండలంలో బాల్య వివాహ రహిత సమాజం లక్ష్యంగా మండల స్థాయి అవగాహన కార్యక్రమాన్ని వేటపాలెం మండల కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేటపాలెం ఐసీడీఎస్ సీడీపీఓ ఝాన్సీ, ఎంపీడీఓ రాజేష్ బాబు, కార్యాలయ ఏఓ సరిత, డీసీపీఓ, పీఓలు, ఏఎన్ఎంలు, జీఎంఎస్‌కేలు, ఆశా కార్యకర్తలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు హాజరయ్యారు.అలాగే మెడికల్ ఆఫీసర్లు డా. స్వాతి కిరణ్, డా. సాయి వైష్ణవి ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నివారణపై విస్తృతంగా చర్చలు జరిపి, బాలల హక్కుల పరిరక్షణకు సంబంధించిన ప్రభుత్వ నిబంధనలపై అవగాహన కల్పించారు.బాల్య వివాహాల వల్ల కలిగే సామాజిక, ఆరోగ్య సమస్యలను వివరించిన అధికారులు, గ్రామ స్థాయిలో నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు సంబంధిత శాఖలన్నీ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.

## గోడలెక్కి చెట్లు తొలగించిన విద్యార్థులు




వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన వేటపాలెం గర్ల్స్ హై స్కూల్‌లో విద్యార్థుల భద్రతపై తీవ్ర నిర్లక్ష్యం కొనసాగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పాఠశాల ప్రహరీపైకి పిచ్చి చెట్టు అల్లుకు పోయి ఉండటంతో, స్కూల్ సమయాల్లోనే కొందరు విద్యార్థులు గోడపైకి ఎక్కి కర్రలతో కొడుతూ ఆ చెట్టును తొలగించే ప్రయత్నం చేయడం స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనను చూసిన రహదారి ప్రయాణికులు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. తరగతి గదుల్లో ఉండాల్సిన పిల్లలు గోడలెక్కి ప్రమా దకర పనులు చేయడమేంటని విమర్శిం చారు. విద్యార్థులు గోడపై నుంచి కింద పడితే పరిస్థితి ఏంటని, చేయి లేదా కాలు విరిగితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రజలు ఆవే దన వ్యక్తం చేస్తు న్నారు.ఇదిలా ఉండగా, ఇదే పాఠశా లకు చెందిన ఓ విద్యార్థి గత నాలుగు నెలల క్రితం స్కూల్ జరుగుతున్న సమయంలో బయ టకు వెళ్లి రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన ఘటన కూడా జరిగింది. పరిస్థితి విషమించడంతో ఆ విద్యార్థిని గుం టూ రు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయి తే స్కూల్ సమయాల్లో విద్యార్థిని బయటకు ఎవరు పంపించారన్న ప్రశ్న ఇప్పటికీ అను మానంగానే మిగిలిఉంది. స్కూల్ టైమింగ్స్ లోనే వరుసగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నా పాఠశాల యాజమాన్యం పట్టించుకోవడం లేదని స్థాని కులు ఆరోపిస్తున్నారు. విద్యార్థుల ప్రాణ భద్ర తపై దృష్టి సారించి విద్యాశాఖ అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని కఠిన చర్యలు తీసు కోవాలని తల్లిదండ్రులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




## ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన సాంకేతిక విద్యార్థుల ఎన్ఎస్ఎస్ క్యాంప్

బాపట్ల మేజర్ న్యూస్: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాల,బాపట్ల నాలుగవ రోజు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం కార్యక్రమం బుధవారం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లచే మూలపాలెం గ్రామంలో ఉదయం తృణధాన్యాలు, చిరుధాన్యాలు విలువ జోడింపు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా తృణధాన్యాలతో తక్షణ పెసరట్టు, రవ్వ దోశ మిక్స్ వంటి వాటిపై అవగాహన, ప్రదర్శన జరిగినది. చిరుధాన్యాలతో లడ్డు, రాగి లడ్డు, వినియోగానికి తయారుగా ఉన్న ఉత్పత్తులు ప్రదర్శించారు. తదుపరి మధ్యాహ్నం కిచెన్ గార్డెన్ కార్యక్రమలో ఇంటి పెరట్లో ఆకుకూరలు, కూరగాయల సాగు ద్వారా నాణ్యమైన ఉత్పత్తులు పొంది ఆరోగ్యంగా జీవించవచ్చు అని కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ ఇ.గౌతమి తెలిపారు. ఈ కార్యక్రమంలో వంకాయ, టమాట, పచ్చి మిర్చి మొదలగు కూరగాయ మొక్కలు నాటడం, గోంగూర, తోటకూర విత్తనాలు పాఠశాల ప్రాంగణంలో, ఇండ్లలో వేయడం జరిగినది. ఈ కార్యక్రమం కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సర్దార్ బేగ్ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఎన్ వినోద (అసోసియేట్ ప్రొఫెసర్) డాక్టర్ ఇ. గౌతమి, డాక్టర్ సిహెచ్ సోమేశ్వరరావు, ఎం లావణ్య,.డాక్టర్ వినోద్ బాబు తదితర కళాశాల బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎంపిడివోను సన్మానించిన మాల ఉద్యోగ సంఘ నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గిద్దలూరు ఎంపీడీవో సీతారామరావును మర్యాదపూర్వకంగా కలిసిన మాల ఉద్యోగులు మాల మహానాడు అధ్యక్షులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాల ఉద్యోగుల జేఏసీ జి.శామ్యూల్ రాజ్, పి.కృపా రక్షణ్, టెంట్ హౌస్ దాస్, లొక్కు రమేష్, యం.నెమలిగుండం, జె.యెహెూన్ రాజ్, సి హెచ్. రాబర్ట్, బి. కృష్ణ, యం. యేసు రత్నం, జి. ఓబుల్, యం.సునీల్ ఎం సురేష్, ఎం.శ్రీకాంత్, ప్రసాద్, డాక్టర్ పల్లె ప్రతాప్, జి.సంగీతరావు, వరప్రసాద్, పి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రైతుల ఉత్పత్తిదారుల సంఘ కార్యాలయం ప్రారంభం



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం మండలంలో వెలుగుగ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళా రైతుల ఉత్పత్తిదారుల సమాఖ్య ఆధ్వర్యంగా ఏర్పాటు చేసిన రైతు ఉత్పత్తిదారుల సంఘ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పొద వీరయ్య, మండల ప్రాజెక్టు అధికారి రవీంద్ర, మాజీ జిల్లా పరిషత్ సభ్యురాలు లక్ష్మీ హాజరై తమ చేతుల మీదుగా కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల ప్రాజెక్టు అధికారి రవీంద్ర మాట్లాడుతూ, గ్రామాలలో ఉన్న మహిళా రైతులందరినీ సమూహాలుగా ఏర్పాటు చేసి, ఆ సమూహాలన్నింటిని కలిపి రైతు ఉత్పత్తిదారుల సంఘంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సంఘం ద్వారా ఈ సంవత్సరంలో గ్రామాలలో పండించే పంటలను నేరుగా కొనుగోలు చేసి రైతులకు మేలు చేకూర్చడంతో పాటు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అదేవిధంగా సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించిన పంటల విక్రయం, మామిడికాయల వ్యాపారం, వ్యవసాయానికి సంబంధించిన ఇతర వ్యాపార కార్యకలాపాలను కూడా ఈ సంఘం ద్వారా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ అధికారి సుబ్బారావు, రైతు ఉత్పత్తిదారుల సంఘ బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రెడ్డి, సంఘ అధ్యక్షురాలు అంజనాదేవి, మండల సమాఖ్య అధ్యక్షురాలు శారదమ్మ, గ్రామ సర్పంచి చిన్న, పార్టీ నాయకులు ఆజాద్, రాఘువయ్య, మోటుపల్లి గ్రామ సర్పంచి, నీలాయపాలెం గ్రామ సర్పంచి, సమన్వయకర్తలు, క్షేత్ర కార్యనిర్వా హకులు, వెంకటస్వామి, మాధవి, శ్రీలక్ష్మి, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# ఖాతాదారులకు నమ్మకం కలిగేలా సేవలు ఇవ్వాలి: దారపనేని



పామూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ సేవలు ప్రజలకు మరింత విశ్వసనీయంగా మారాల్సిన అవసరం ఉందని కనిగిరి ఏఎంసి మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ అన్నారు. బుధవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏపీజీబీ మేనేజర్ ఇల్లూరి గోపాల్‌రెడ్డి ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. బ్యాంకు అంటే ఖాతాదారులకు నమ్మకం కలగాలని సేవల్లో వేగం స్పష్టత ఉండేలా చూడాలన్నారు. రైతులకు పంట రుణాలు సకాలంలో అందేలా చూడాలని సూచించారు. ఏపీజీబీ మేనేజర్ ఇల్లూరి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ బ్యాంకు అభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకుల సహకారం ఎంతో అవసరమని చెప్పారు. డిపాజిట్ల పెంపు ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయవచ్చని పేర్కొన్నారు. అనంతరం దారపనేని చంద్రశేఖర్, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, మోపాడు నాయకులు యరశింగు రాయుడు మేనేజర్ ఇల్లూరి గోపాల్‌రెడ్డిని పట్టు వస్త్రంతో సన్మానించారు.



## పన్ను వసూళ్లలో నిర్లక్ష్యం వద్దు: డివిజన్ అధికారిని

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం పరిధిలోని ఇంటి పన్ను వసూళ్లు స్వచ్ఛ సంక్రాంతి, స్వామిత్వ అమలు తీరుపై మండల పంచాయతీ కార్యదర్శులు, సహాయఇంజనీర్లు బుధవారం సమీక్ష సమావేశం బాపట్ల డివిజన్ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాపట్ల మండలంలో ఇంటి పన్ను వసూళ్లలో నిర్లక్ష్యం వహించిన యెడల క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు రానున్న సంక్రాంతికి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు అలాగే స్వామిత్వ సందర్భంగా నిర్వహించవలసిన అన్ని రికార్డులను సిద్ధంగా ఉంచాలి అని సూచించారు గ్రామసభల సందర్భంగా మరియు స్వచ్ఛ సంక్రాంతి సందర్భంగా ప్రజలలో అవగాహన కల్పించాలని తెలిపారు.



## పాసు పుస్తకాలు పంపిణీ చేసిన తహసీల్దార్

బల్లికురవ, మేజర్‌న్యూస్: రాజముద్రతో ప్రభుత్వం అందజేస్తున్న పాసుపుస్తకాల లోపాలకు తావు లేకుండా ప్రణాళిక బద్ధంగా రైతులకు అందజేయడం జరుగుతుందని తాసిల్దార్ రవి నాయక్ అన్నారు.బుధవారం మండలంలోని కూకట్లపల్లి గ్రామంలో1100 పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.పుస్తకాలలో తాలెత్తిన స్వల్ప లోపాలను సరిచేస్తూ,రెండవసారి జారీ చేసే పుస్తకాల్లో ఏ విధమైన లోపాలకు తావు లేకుండా పారదర్శకంగా పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందన్నారు.రైతులు,భూయజమానుల సమస్యల పరిష్కారాలలో జవాబుదారీగా అధికారులు పనిచేయాలని వీఆర్వోలకు సూచించారు. ప్రభుత్వం రైతు సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించింది అన్నారు.పాసు పుస్తకం అందుకున్న ప్రతి రైతు సంతృప్తిగా ప్రభుత్వ విధానాలను మెచ్చుకునే రీతిలో అధికార యంత్రాంగం పనితీరు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇప్పల అంజిరెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిభావంతులకు పరికరాల కోసం నమోదు



రేపల్లె, మేజర్‌న్యూస్: విభిన్న ప్రతిభావంతులకు అవసరమైన పరికరాలను అందించేందుకు జిల్లా పరిపాలన యంత్రాంగం సహకారంతో అలింకో హైదరాబాద్ సంస్థ ఈ నెల 8వ తేదీన మూడో వార్డులోని మున్సిపల్ హైస్కూల్ నందు నమోదు కొరకు వస్తున్నారని మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు బుధవారం ప్రకటనలో తెలిపారు దివ్యాంగులకు ఉపయోగకరమైన చేతి కర్రలు చంక కర్రలు వీలు చైర్లు రోల్ టైర్స్ ఎంఆర్ కిట్టు స్మార్ట్ కెన్ విల్లో ర్రేన్ చెవి వెనక ధరించే వినికిడి యంత్రాలు మూడు చక్రాల సైకిళ్లు బాగైన కుష్టి వ్యాధిగ్రస్తులకు లెప్రసి కిట్ డైలీ ప్లేయర్ లు అందించుటకు అర్హులైన దివ్యాంగులను గుర్తించుటకు శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ఈ శిబిరంలో పరికరాలను పొందేందుకు వచ్చేవారు సదరం వైద్య ధ్రువీకరణ పత్రం రేషన్ కార్డు ఆధార్ కార్డు ఆదాయ ధ్రువీకరణ పత్రం యూనిక్ డిజేబుల్ కార్డు రెండు ఫోటోలు తప్పనిసరిగా వారి యొక్క ఫోన్ నెంబర్లు తీసుకురావాలని కోరారు అదేవిధంగా రాష్ట్ర వయో శ్రీ యోజన పథకం ద్వారా వయోవృద్ధులకు ఉపకరణములు కూడా అందజేయడానికి తమ పేర్లను నమోదు చేసుకుంటారని వారు కూడా ఇవే పత్రాలను తీసుకురావాలని కమిషనర్ సూచించారు ఈ అవకాశాన్ని విభిన్న ప్రతిభావంతులు ఉపయోగించుకుని తమ అవసరాలను తీర్చుకోవాలని కోరారు.



## బీసీలకు సముచిత స్థానం దక్కట్లేదు

**బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జీవీఎల్ మోహన్‌గౌడ్**

బాపట్ల, మేజర్‌న్యూస్: సమాజంలో అత్యధిక సంఖ్య కలిగిన బీసిలైనప్పటికీ వారికి సముచిత స్థానం దక్కట్లేదని బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జీవీఎల్ మోహన్ గౌడ్ పేర్కొన్నారు. బాపట్ల ప్రెస్ క్లబ్ కార్యాలయంలో బుధవారం బీసీ సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా జీవీఎల్ మోహన్ గౌడ్ జిల్లా కమిటీ నాయకుల సమక్షంలో బాధితులను స్వీకరించారు. బాపట్ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా పని చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు ఇటీవల నియామక పత్రాన్ని తనకు అందజేసినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ ప్రకటించారు. బాపట్ల జిల్లాలోని అన్ని నియోజకవర్గాల తమ సంఘం నాయకులతో కలిసి పని చేస్తానన్నారు. బీసీల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. జిల్లా కార్యదర్శిగా అవ్వారు సాంబశివరావును నియమిస్తూ నియామకపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు మద్దిబోయిన తాతయ్య, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు చేజర్ల సతీష్, శివకుమార్, కార్యదర్శులు మారం రవికుమార్, ఎన్ ఎస్ పి రాజు, నాయకులు పిన్నిబోయిన వెంకటేశ్వర్లు, మారం భాను, గోపి, కంకణాల రాంబాబు, ఉల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ ద్వారా పురుగుమందు పిచికారీ విధానం పరిశీలన



యద్దనపూడి , మేజర్ న్యూస్: మండలంలోని పూనూరు,పోలూరు గ్రామాలలో బుధవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కుమారి రైతులతో కలిసి డ్రోన్ ద్వారా పురుగు మందు పిచికారి చేయుట విధానం పరిశీలించారు. ఆమె రైతులతో మాట్లాడుతూ తక్కువ సమయం లో ఎక్కువ విస్తీర్ణంలో పిచికారి చేయడానికి అవకాశం ఉందన్నారు.పురుగుమందు కూడా మొక్కల మీద సమంగా పడుతుందని తెలి పారు. మొక్కజొన్న లాంటి పైర్లకు కొంత ఎత్తు తరువాత మనుష్యులతో పిచికారి కష్టం అవుతుంది అన్నారు.అలాంటి సమయం లో డ్రోన్ ద్వారా పిచికారి బాగా ఉపయోగ పడుతుందన్నారు. అలాగే రైతులు రబీలో సాగు చేసిన పంటలను ఇ క్రాప్ ద్వార పంట నమోదు చేయించుకోవాలని కోరారు. ప్రస్తుతం అన్ని గ్రామాలలో వి. ఎ. ఎ లు ఇ క్రాప్ ద్వార పంట నమోదు చేస్తున్నారని తెలిపారు.రైతులు కూడా ఆన్లైన్ ద్వారా ఇ పంట వివరాలు పరిశీంచుకొనే అవకాశం ఈ సంవత్సరం రబీ నుండి ఇచ్చారని తెలిపారు. రైతుకు ఇ పంట నమోదుకు ముందు, ఇ పంట నమోదు రోజు, కనుక రైతులు మీ రైతు సేవాకేంద్ర సిబ్బంది కి మీరు సాగు చేసిన పంటల వివరాలు తెలిపి పంట నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి ఎ ఎ లు విజయ లక్ష్మీ, జిలానీ, పూనూరు పి. ఎ. సి. యస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, నీటి సంఘాల ప్రెసిడెంట్ ప్రభాకరరావు , మాజీ సర్పంచ్ సాంబశివరావు , రావిపాటి శ్రీకాంత్ , తదితరులు రైతులు పాల్గొన్నారు.



## చీరాల డివిజన్ వీఆర్వో సంఘానికి నూతన అధ్యక్షుడిగా శేఖర్

చీరాల మేజర్ న్యూస్: గ్రామ రెవిన్యూ అధికారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చీరాల రెవిన్యూ డివిజన్ గ్రామ రెవిన్యూ అధికారుల సంఘం అధ్యక్షులు ఎస్‌హెచ్. శేఖర్ తెలిపారు. బుధవారం స్థానిక ఎన్జీవో భవనంలో పి. తులసీరావు, పి. సుధీర్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా శేఖర్ ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎన్.వి. రామారావు, ఉపాధ్యక్షులుగా కె. మాణిక్యం, ఎన్. సురేష్, జనరల్ సెక్రటరీగా షైక్ రఫీ తదితరులు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గం ఆర్డీవో టి. చంద్రశేఖర్ నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి బొకే ను అందజేశారు.ఆర్డీఓ నూతన కార్యవర్గంకు అభినందనలు తెలిపారు.



## పాఠశాలకు స్పోర్ట్స్ కిట్ అందజేత

నిజాంపట్నం, మేజర్ న్యూస్: మండలంలోని ముత్తుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మత్తి శివశంకర్ ట్రస్ట్ (పూషడపువారిపాలెం) వారు బుధవారం స్పోర్ట్స్ కిట్‌ను అందజేశారు.ముఖ్య అతిథిగా హాజరైన ట్రస్ట్ చైర్మన్ మత్తి భాస్కరరావు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు విద్యార్థుల సమగ్ర వికాసానికి ఎంతో దోహదపడతాయని చెప్పారు.క్రీడల ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ఉత్సాహం, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు.ప్రధానోపాధ్యాయురాలు కె.వనజాక్షి మాట్లాడుతూ ట్రస్ట్ అందించిన స్పోర్ట్స్ కిట్ వల్ల పాఠశాలలో క్రీడా కార్యక్రమాలు మరింత చురుకుగా నిర్వహించేందుకు అవకాశం కలుగుతుందని చెప్పారు.విద్యార్థులు ఈ స్పోర్ట్స్ కిట్ ను సద్వినియోగం చేసుకొని చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్.రామాంజనేయులు, పి.కృష్ణమోహన్, పీడీ ఆంజనేయులు, కె.శివశంకర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన



నిజాంపట్నం, మేజర్ న్యూస్: ప్రకృతి వ్యవసాయాన్ని అన్ని గ్రామాలలో మండలాలలో విస్తరింప చేయడానికి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఏర్పాటు చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయరాజు తెలిపారు. దీనిలో భాగంగా కొత్త గ్రామాల్లో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి కలిగిన వారికి అవగాహన కల్పించడానికి ఈ సమావేశాలు ఏర్పాటు చేయటం జరిగిం దన్నారు. సందర్భంగా కళ్లిపాలెంలో ప్రకృతి వ్యవసాయాన్నిపై దిగుబడులు సాధించిన రైతును సత్కరించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రబీ పంటల్లో అంతర పంటలు వేయడం వారికి సంబంధించిన బయో ఇన్ పుట్స్ తయారీ మీద రైతులకి అవగాహన కల్పి ంచారు. మండల కోఆర్డినేటర్ ఏమినేని శివకు మారి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని బలోపేతం చేయాలని జీవన ఎరువుల ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించడం ద్వారా వ్యవసాయాన్ని లాభ సాటిగా మార్చుకోవచ్చని సూచించారు. పంచాయితీ కార్యదర్శి వి ఏ ఏ సౌందర్య, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది. రైతులు పాల్గొన్నారు.

## పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రైతులకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం ప్రభుత్వం కల్పించిందని ఆర్ ఐ ప్రసన్న లక్ష్మ తెలిపారు బుధవారం మండల పరిధిలోని పీఎంజి ఖండికలో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రాజముద్రతో రుచిరితమైన నూతన పాసుపుస్తకాలు పంపిణీ రైతులకు ఎంతో ఉపయోగమని మరోసారి గుర్తు చేశారు అనంతరం పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రాకేష్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## 11 నుంచి ఎస్.రాయల్ మెగా క్రికెట్ టోర్నమెంట్

### ప్రారంభించనున్న మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 11వతేది నుండి మండలకేంద్రమైన సిఎస్ పురంలో ఎస్ రాయల్, ఎస్.వి. ప్రసాద్ మెగాక్రికెట్ టోర్నమెంట్ ప్రకాశం,నెల్లూరు,కడప జిల్లాలస్థాయిలో నిర్వహించనున్నట్లు కనిగిరి మాజీఎమ్మెల్యే కదిరిబాబురావు ప్రారంభిస్తారని క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొని టోర్నమెంట్ విజయవంతం చేయాలని నిర్వాహకులు తెలిపారు.టోర్నమెంట్ విజేతలకు ప్రథమబహుమతి దాత మాజీఎమ్మెల్యే కదిరిబాబురావు రూ.75,116లు, రెండవ బహుమతి దాత టీడీపీనేత బోయళ్ల నారాయణరెడ్డి రూ.40,116లు, మూడవ బహుమతి దాత మన్నేపల్లిపెద్దన్న(ఎంపిటిసి) రూ.20,116లు, నాలుగవ బహుమతి దాత టీడీపీనేత సంగిశెట్టివాసు రూ.15,116లు అదేవిధంగా ప్రతిమ్యాచ్ కు షీల్డ్ దాత మండల టిడిపి సీనియర్ నేత మన్నేపల్లి శ్రీనివాసులు, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ షీల్డ్ దాత టిడిపి సీనియర్ నేత మన్నేపల్లి రవికుమార్,షీల్డ్ దాత జనసేననేత సంగిశెట్టిశ్రీను, భోజనదాత పాలకొల్లు రాహుల్, ఫైనల్ రోజు భోజనదాతలు తోటవెంకటరావు, తిరుమలశెట్టి నాయుడు, మన్నేపల్లి మహేంద్ర, ఫ్యాడ్స్ కిట్లు దాత మన్నేపల్లి నవీన్,బాల్స్ దాత జి.రామారావు, మంచినీటి దాత ఆర్.వి.టెంట్ హౌస్ దాత రేగులచెలక సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి రమణయ్య, గ్రౌండ్ దాత ఎస్.వి.రెడ్డి సహకరిస్తున్నట్లు పాల్గొను జట్లక్రీడాకారులు 10వతేది సాయంత్రం వరకు 1000 రూపాయలు ఎంట్రీఫీజు చెల్లించి నమోదు చేసుకోవాలని తెలిపారు.వివరాలకు 98480 84818, 8008770500, 9440224770, 9347142615, 984836 5287, 8500140622 ఫోన్ నెంబర్లను సంప్రదించగలరని టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు.

## పంగులూరులో పొలం పిలుస్తుంది




పంగులూరు, మేజర్‌న్యూస్: పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధవారం చిన్నమల్లవరం,పంగులూరు గ్రామాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి పాల్గొని పొలం పిలుస్తుంది ముఖ్య ఉద్దేశం రైతులకు వివరించి పంట నమోదు కార్యక్రమం జరుగుతున్నదని తెలిపారు. పంటసాగు చేసిన ప్రతి రైతు, కౌలు రైతులు తప్పనిసరిగా సంబంధిత గ్రామ వ్యవసాయ అసిస్టెంట్లు నూ కలిసి పంట నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావూరి రమేష్, పంగులూరు సొసైటీ అధ్యక్షుడు చిలుకూరి కోటయ్య ,చిన్నమల్లవరం సర్పంచి వీరయ్య ,నాగరాజు వ్యవసాయ సహాయకులు శ్రావణి,ఆత్మ మేనేజర్ కె.రామిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## నల్లమడుగులలో బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని నల్లమడుగుల గ్రామంలో గ్రామస్తులు, గ్రామపెద్దల సహకారంతో ఈనెల 14,15,16 తేదీల్లో ప్రకాశం,నెల్లూరు జిల్లాలస్థాయిలో బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈపోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమబహుమతి దాత ముదు మాలశివారెడ్డి 15,000 నగదు ట్రోఫీ,రెండవ బహుమతి దాత బిజ్జముల శివారెడ్డి 10,000 నగదు ట్రోఫీ,మూడవ బహుమతిదాత షేక్ ఖాజామౌలాలి 5000 నగదు ట్రోఫీ,ఉత్తమప్లేయర్ ట్రోఫీదాత దుగ్గిరెడ్డి నాగార్జునరెడ్డి, క్రీడాకారులకు భోజనదాతలు అంబవరపు శ్రీనివాసరెడ్డి, సూరిపోగు ఆర్.ఆంథోనీ(సర్పంచ్) కల్పిస్తున్నట్లు పాల్గొను క్రీడాకారులు 12వతేది సాయంత్రంలోపు ప్రవేశరుసుం 500 రూపాయలు చెల్లించి నమోదు చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. వివరాలకు సూరిపోగు ఆంథోనీ 9850030771,వై.పిచ్చయ్య 9492717013 ఫోన్‌నెంబర్లను సంప్రదించగలరని నిర్వాహకులు తెలిపారు.

## ఉత్సవ్-2026కు రూ.4,91,627లు విరాళాలు

కనిగిరి ,మేజర్ న్యూస్ :ఉత్సవ్ 2026 నూతన సంవత్సరం సందర్భంగా బొకేలు ,పూలదండలు ,శాలువాలు వద్దంటూ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు పట్టణం లోని ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన హుండీని బుధవారం లెక్కించగా 4,91,627 రూపాయలు విరాళాల రూపంలో వచ్చినట్లు ఎమ్మెల్యే ఒక ప్రకటనలో తెలిపారు .విరాళాలు హుండీలో వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ నగదును ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికోసం ఖర్చు చేయడం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ,యువత అధ్యక్షులు అచ్చాల రవి ,క్లస్టర్ ఇంచార్జి నీలిశెట్టి ఆంజినాయుడు తదితరులు ఉన్నారు .

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి: కెనరా బ్యాంక్ మేనేజర్

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: డ్వాక్రా సంఘాల మహిళలు బ్యాంకు ఋణాలను సద్వినియోగం చేసు కుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అదేవిధంగా గ్రామాల అభివృద్ధి మౌలికవసతుల కల్పనకు కృషిచేయాలని స్థానిక కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ సంజయ్ అన్నారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో గ్రామాల అభివృద్ధి వసతుల కల్పనకు చేపట్టవలసిన అంశాలపై వెలుగు ఏపి యం లక్ష్మనారాయణ అధ్వర్యంలో గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులు, పొదుపు మహిళలకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో మేనేజర్




పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల ప్రతినిధులు బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాన్ని సద్వినియోగం చేసుకుని సకాలంలో బ్యాంక్ నందు జమచేసి ఆర్థికంగా అభివృద్ధి చెంది గ్రామాల్లో మౌళిక వసతులు గుర్తించి అవసరమైన కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో బ్యాంకు చీఫ్ మేనేజర్ సంజయ్, ఎపియం లక్ష్మనారాయణ, వెలుగు సీసీలు నారాయణమ్మ, మస్తాన్ రెడ్డి, కాశయ్య, బ్యాంక్ అధికారులు, వివఏలు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

## వీబీఉజీ రామ్‌జీ పథకంపై ప్రతిపక్షల దుష్ప్రచారం తగదు : బీజేపీ నేత డాక్టర్ ఏలూరి

సూర్య ప్రతినిధి, మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రతిపక్షలు వీబీజీ రామ్ జీ పథకంపై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నాయని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డా. ఏలూరి రామచంద్రారెడ్డి ఆరోపిం చారు. గ్రామాల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ పథకం కేవలం ఉపాధి హామీ కార్యక్రమం మాత్రమే కాదని, “వికసిత భారత్-2047” లక్ష్యాన్ని సాకారం చేసే దీర్ఘకాలిక దార్శనిక చర్య అని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ గొప్ప ఆలోచన ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఇకపై 125 రోజుల వేతన హామీ కల్పించినట్టు తెలిపారు. గతంలో 100 రోజులకు మాత్రమే పరిమితమైన ఉపాధి అవకాశాలను ఇప్పుడు మరో 25 రోజులు పెంచడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మరింత బలం చేకూరుస్తున్నట్లు చెప్పారు. ఉపాధితో పాటు గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, ఆస్తుల సృష్టి, జీవన ప్రమాణాల పెంపు లక్ష్యంగా ఈ పథకం రూపుదిద్దుకుందని వివరించారు. ఇలాంటి సమగ్ర అభివృద్ధి పథకాన్ని స్వాగతించాల్సిన ప్రతిపక్షలు, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ, వాస్తవాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఏలూరి మండిపడ్డారు. గ్రామీణా భివృద్ధి పై



స్పష్టమైన దృష్టి లేకుండా, రాజకీయ లాభాల కోసం అబద్ధపు ప్రచారాలు చేయడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని విమర్శిం చారు. అభివృద్ధి పథకాలను అడ్డుకోవడం కాకుండా, ప్రజల ప్రయోజనాల కోసం సహకరించ చాల్సిన బాధ్యత ప్రతిపక్షలపై ఉందన్నారు. గ్రామాలే దేశానికి పునాది అన్న సూత్రాన్ని ఆచరణలో పెట్టేలా వీబీఉజీ రామ్ జీ పథకం ముందుకు సాగుతోందని, దీనిపై తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు.




## రోటరీ ద్వారా విస్తృత సేవలు

పంగులూరు, మేజర్‌న్యూస్: సామాజిక సేవలో భాగంగా సమాజానికి పంగులూరు రోటరీ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయం అని లేక్ డిస్ట్రిక్ రోటరీ క్లబ్ మోయినాబాద్ అధ్యక్షులు రాజశేఖర్, రొటేరియన్ సురేష్ అన్నారు.మండల కేంద్రం పంగులూరులోని రోటరీ క్లబ్ ను లేక్ డిస్ట్రిక్ రోటరీ బాధ్యులు సందర్శించారు. పంగులూరు రోటరీ క్లబ్, లేక్ డిస్ట్రిక్ రోటరీ క్లబ్ సంయుక్తంగా కార్యక్రమాలను నిర్వహించాలని, స్నేహభావంతో పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. సామాజిక సేవలో పంగులూరు రోటరీ సేవలను కొనియాడారు. రోటరీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న పంగులూరు రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులను అభినందించారు. క్యాన్సర్, గుండెపోటు, తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించామని రోటరీ అధ్యక్షులు డాక్టర్ బత్తుల వీరనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ జాస్తి రంగారావు, పంగులూరు రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బత్తుల వీరనారాయణ, కార్యదర్శి రాయిని రామారావు, రోటరీ బాధ్యులు గరిమిడి జగన్మోహనరావు, చిలుకూరి వీర రాఘవయ్య, పోతిన ప్రసాద్, చిలుకూరి వెంకటేశ్వర్లు పలువురు రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి చేయూత అభినందనీయం

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్:పాఠశాల అభివృద్ధికి దాతల చేయూత అభినంద నీయమని పలువురు అన్నారు.బుధవారం సిఎస్ పురం ఎస్టీ ప్రాథమిక పాఠశా లకు సుమారు రూ. 12,000లు విలువగల కుర్చీలు,రాక్‌లను స్థానికులు బల భద్ర ఇమ్మానుయేల్ ఎస్తేరమ్మ దంపతులు అందజేశారు. ఈసందర్భంగా ఎంఇఓ ప్రసాదరావు, ప్రధానోపాధ్యాయుడు లక్కిపోగు ఆంథోనీ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సహకరిస్తూ విద్యాభివృద్ధిలో గ్రామస్తులు భాగస్వామ్యం కావడం అభి నందనీయమన్నారు.కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, స్థానికులు ఉన్నారు.



## రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేత




త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం రైతు శ్రేయస్సు కొని గత ప్రభుత్వం పట్టాదారు పాస్ పుస్తకాలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫోటోతో ముద్రించిన పాస్ పుస్తకం పై జగన్మోహన్ రెడ్డి ఫోటోను తొలగించి రాష్ట్ర అధికార రాజముద్రతో ముద్రించిన రైతు పట్టాదారు పాస్ పుస్తకాలను తాసిల్దార్ కృష్ణమోహన్ పంపిణీ చేశారు. ముక్తు శీ పురం రెవెన్యూలోని రామసముద్రం గ్రామంలో 150 రైతు పట్ట పట్టాదారు పాస్ పుస్తకం రాష్ట్ర రాజముద్రతో కలిగిన పుస్తకాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా తాసిల్దార్ కృష్ణమోహన్ మాట్లాడుతూ రైతులకు భూ సంబంధమైన రికార్డులు సక్రమంగా ఉంటే ఇప్పటివరకు ఆన్లైన్లో కానివి ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చి ఏ సమస్య ఉన్న రెవెన్యూ పరంగా తమ కార్యాలయానికి వచ్చి సంబంధిత కాగితాలు అందజేస్తే రైతులకు ప్రభుత్వపరంగా చట్టబద్ధమైన విధంగా న్యాయం చేకూరుస్తామని తాసిల్దార్ కృష్ణమోహన్ అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు మేకల వ లరాజు యాదవ్ మల్లెల అల్లూర రెడ్డి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మంచి విద్యతో విద్యార్థులకు బంగారు బాట



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర విద్యారంగంపై ఒక ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి విద్యార్థి విద్యా విధానం మెరుగు పర్చడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారు.అందులో భాగంగానే పదవ తరగతి విద్యార్థులు పై ఇంకా శ్రద్ధ చూపిస్తూ ప్రతి విద్యార్థి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని 100 రోజుల యాక్షన్ ప్లాన్ స్టడీ వేళలను ఏర్పాటు చేశారు. అందులో భాగంగానే బుధవారం పుల్లలచెరువు మండల విద్యాశాఖ అధికారని ఇందిరాప్రసాద్ మర్రివేముల హై స్కూల్ నందు విద్యార్థుల స్టడీ పరిశీలించి గాలపాలెం,యం ఎర్రబాలెం పాఠశాలను పర్యవేక్షించారు.పదవ తరగతి ప్రతి విద్యార్థి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ ఉన్నారు.

# గురుకుల పాఠశాల నిర్వాహకుల నిర్లక్ష్యం

- రోడ్డుపైకి మురుగు నీటి ప్రవాహం
- చిన్నారులు, వృద్ధులకు తీవ్ర ఇబ్బందులు
- బుధవారం స్కూల్ గేట్ ఎదుట కాలనీవాసుల ఆందోళన
- తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్





వేటపాలెం మేజర్ న్యూస్ : వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయతీ పరిధిలోని రాధాకృష్ణపురం గ్రామంలో ఉన్న గురుకుల పాఠశాల నిర్వాహకుల నిర్లక్ష్య ధోరణి స్థానికుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. పాఠశాలలోని స్నానాల గదులు, మరుగుదొడ్ల నుంచి వెలువడుతున్న మురుగు నీటిని ఎలాంటి శుద్ధి చర్యలు చేపట్టకుండా నేరుగా రోడ్డుపైకి వదిలేయడంతో పరిసర ప్రాంతం మొత్తం దుర్వాసనతో నిండిపోయింది. గురుకుల పాఠశాల నుంచి వెలువడుతున్న మురుగు నీరు రాధాకృష్ణపురం కాలనీకి వెళ్లే ప్రధాన రహదారిపై ప్రవహించడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రహదారి ద్వారానే కాలనీవాసులు నిత్యం రాకపోకలు సాగించాల్సి ఉండగా, అదే రోడ్డుపై రేషన్ షాప్ కూడా ఉండటంతో వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు తప్పనిసరిగా ఈ దారిలోనే వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. మురుగు నీటి కారణంగా రోడ్డుపై జారి పడే ప్రమాదం అధికంగా ఉందని స్థానికులు తెలిపారు. ఇప్పటికే పలుమార్లు చిన్నపిల్లలు, వృద్ధులు జారి పడిన సంఘటనలు చోటుచేసుకున్నాయని, ఇటీవలే ఓ వృద్ధురాలు జారి పడడంతో చేతి ఎముక విరిగిన ఘటన జరగడం పరిస్థితి తీవ్రతను చాటుతోందని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రానికి వెళ్లే చిన్నారులు కూడా భయంతో బయటకు రావడానికి వెనుకాడుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించగా, సమస్యను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా స్పందించారని, గోడ కడతానని మాత్రమే చెప్పారని ఆరోపించారు. అనంతరం పాఠశాల చుట్టూ తాళాలు వేసి ఎవరినీ లోపలికి అనుమతించలేదని తెలిపారు. మురుగు నీటి ప్రవాహం వల్ల ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు ఏర్పడుతోందని, ఈ పరిస్థితి కొనసాగితే అంటు వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం రాధాకృష్ణపురం కాలనీవాసులు అందరూ కలిసి గురుకుల పాఠశాల గేట్ ఎదుట ఆందోళన కార్యక్రమం చేపట్టారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత శాఖ అధికారులతో గురుకుల పాఠశాలను తనిఖీ చేయించాలని, రోడ్డుపైకి మురుగు నీరు వదలకుండా శాశ్వత పరిష్కారం చూపించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# మల్లాపురం - జెసి అగ్రహారం తారురోడ్డు పూర్తయ్యేది ఎప్పుడో?

- నాలుగు కిలోమీటర్ల దూరానికి 18 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తుంది



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: ఆ గ్రామం అటవీ ప్రాంతానికి సమీపంలో ఉండే జెసి అగ్రహారం గ్రామపంచాయతీ పరిధిలోని పాత మల్లాపురం ఆ గ్రామం నుండి జేసీ అగ్రహారం గ్రామపంచాయతీకి వెళ్లాలంటే పంచాయతీ రాజ్ రోడ్డు మెటల్ రోడ్డుగా ఉండేది. ఆ గ్రామ ప్రజల ఆ రోడ్డును గతంలో వైసిపి ఎమ్మెల్యే 5.50 కోట్లతో ఆ రోడ్డును తారు రోడ్డుగా మార్చేందుకు గతం మూడు సంవత్సరాల క్రితం అప్పటి ఎమ్మెల్యే అన్నా రాంబాబు శంకుస్థాపన చేశారు. ఎప్పుడో పూర్తి కావాల్సిన రోడ్డు కొమరోలు కు చెందిన కాంట్రాక్టర్ రమణయ్య( డాడీ) ఆ రోడ్డు నిర్మాణంలో అలసత్వం వహిస్తూ నేటికీ పూర్తి చేయలేదు. ఆ రోడ్డుపై చిప్స్ పోసి వదిలేయడంతో ఆ రోడ్డు గుండా ప్రయాణించే వాహనదారులు వాహనాలు స్లిప్పు అయ్యి ప్రమాదాలకు గురైన సంఘటనలు ఉన్నాయి. మల్లాపురం గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ అయినటువంటి జేసీ అగ్రహారం వెళ్లాలన్న లేక బ్యాంకు పనుల నిమిత్తం పిట్టకాయగుల్ల వెళ్లాలి అన్న ప్రజలు కలగొట్ల,కోనపల్లి అడ్డరోడ్డు మీదుగా పిట్టకాయగుళ్ళ, జెసి అగ్రహారం చేరుకోవాలంటే దాదాపు 18 కిలోమీటర్లు దూరం ప్రయాణించాల్సి వస్తుంది. కొమరోలుకు చెందిన ఒక కాంట్రాక్టర్ పంచాయతీ రాజ్ రోడ్డు నిర్మించేందుకు మెటల్, చిప్స్ పరిచి రోడ్డు వేయకపోవడంతో ఆ రోడ్డుపై వాహనాలు ప్రయాణించి కంకర మొత్తం లేచి పోవడంతో పొలాలకు వెళ్లేటువంటి రైతులు మరియు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆ నాలుగు కిలోమీటర్ల లో మూడు బ్రిడ్జిలు నిర్మించాల్సి ఉంది. ఆ బ్రిడ్జిలు ఎప్పుడు పూర్తి అవుతాయో..? ఆరోడ్డు తారు రోడ్డుగా ఎప్పుడు మారుతుందో అని కొత్త మల్లాపురం, పాత మల్లాపురం, గంగిరెడ్డుల కాలనీ ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే మెటల్ రోడ్డు, చిప్స్‌కి సంబంధించిన బిల్లులు సైతం మంజూరైనట్లు సమాచారం. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీరాజ్ అధికారులు మల్లాపురం జేసీ అగ్రహారం గ్రామాల మధ్యన నూతన రోడ్డు నిర్మాణంపై దృష్టి పెట్టి రోడ్డును పూర్తి చేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# వైసీపీ చేసిన అభివృద్ధిపై కూటమి ఆర్భాటాలు

- వైసిపి మైనార్టీ అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మొహిద్దీన్



సూర్య ప్రతినిధి, మార్కాపురం, మేజర్‌న్యూస్: జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసిన అభివృద్ధితో సిద్ధించిన ఫలాలపై కూటమి సర్కార్ ఆర్భాటాలు చేస్తోందని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ విమర్శించారు. బోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేసింది జగన్ ప్రభుత్వమైతే వాటిని సాధించింది తామేనన్నట్లుగా టీడీపీ కూటమి సర్కార్ ఆర్భాటాలు చేస్తుంది ఆయన విమర్శించారు. ఇదే తరహాలో వెలిగొండ ప్రాజెక్ట్ విషయంలో కూడా ఇందే తంతును కూటమి సర్కార్ ప్రదర్శిస్తోందని ఎద్దేవా చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసిన అభివృద్ధి తమది అని సిగ్గులేకుండా కూటమి ప్రభుత్వం చెప్పుకొన్నా వాస్తవం ఏమిటో ప్రజలకు తెలుసని ఆయన పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమిటో తమకు తెలుసని, కూటమి సర్కార్ చేసిందేమిటో చెప్పాలని రాష్ట్ర ప్రజలు కోరుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజలకు కూటమి సర్కార్ ఏం చేసిందో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కూటమి సర్కార్ చేసిందేమిటో చెప్పకపోతే ఎన్నికల్లో ఓటు రూపంలో గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. మెడికల్ కాలేజీ భవనాలను వైసీపీ సర్కార్ పూర్తిచేయలేదని కూటమి నేతలు ఆసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. జగన్ ప్రభుత్వం హయాంలో కొన్ని మెడికల్ కాలేజీ భవనాలు పూర్తికాకపోతే నేడు ఆ కాలేజీల్లో మెడికల్ విద్యార్థుల ప్రవేశాలు ఎలా సాధ్యమయ్యాయని ఆయన ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వం మెడికల్ కాలేజీ భవనాలను పూర్తిచేయకుండావుంటే విద్యార్థులు నేడు ఎలా చదవుతున్నారో కూటమి నేతలు సమాధానం చెప్పాలని ఆయన సవాల్ విసిరారు. వైసిపి హయాంలో రెండేళ్లు కరోనా కారణంగా ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం ఉన్న అనేక అభివృద్ధి కార్యక్రమాలతోపాటు అనేక సంక్షమ పథకాలు అమలయ్యాయని, వాటి ఫలాలు నేడు కనిపిస్తున్నాయని ఆయన వెల్లడించారు. వైసీపీ చేసిన అభివృద్ధిని తాము చేశామని కూటమి సర్కార్ చెప్పుకోవడం సొమ్మొకడిది, సోకొకడిది అన్నట్టు చెప్పడమే అవుతుందని ఆయన ఎద్దేవా చేశారు.



## హైస్కూలులో కళావేదిక ప్రారంభం

సిఎస్‌పురం,మేజర్‌న్యూస్: మండలంలోని డిజిపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన పూర్వవిద్యార్థి, ప్రస్తుతం పాఠశాలలో గణితశాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న గంజరపల్లి వెంకటేశ్వర్లు స్వంతఖర్చుతో నిర్మించిన కళావేదికను బుధవారం ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా కళావేదిక నిర్మాణం పరిశీలించి దాతను అభినందించారు. అనంతరం పాఠశాలలో మౌళికవసతులు, విద్యాభోదన తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం విద్యాశాఖమంత్రి నారాలోకేష్ విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి పాఠశాలల అభివృద్ధి విద్యార్థుల సంక్షమానికి అధిక నిధులు మంజూరు చేస్తూ కార్పోరేట్ విద్యను అందించేలా కృషి చేస్తున్నారని ఉపాధ్యాయులు విద్యార్థులను ఉన్నతస్థాయిలో రాణించేలా తీర్చిదిద్ది విద్యాభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర,పాఠశాల సిబ్బంది,పలువురు మండల నాయకులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## కమ్యూనిటీ వైద్యశాలను సందర్శించిన ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలను కనిగిరి శాసనసభ్యులు,ఒంగోలు పార్లిమెంట్ టీడీపీ అధ్యక్షులు డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బుధవారం తనిఖీ చేశారు .అక్కడ అందుతున్న వైద్యసేవలగురించి ,రోగులకు అందుతున్న వైద్యం, సదుపాయాల గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న డయాలిసిస్ కేంద్ర పనుల పురోగతిని మరియు ఏర్పాటు చేయవలసిన సదుపాయాలను పరిశీలించారు .సంబంధిత సెంటర్ మేనేజర్ మరియు కాంట్రాక్టర్లకు తగు సూచనలు చేశారు.



## మండల విద్యాశాఖ అధికారులకు సన్మానం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల విద్యాశాఖ అధికారులు అశ్విని కుమార్, నాగభూషణ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మాల ఉద్యోగులు మాల మహానాడు అధ్యక్షులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాల ఉద్యోగుల జేఏసీ జి. శామ్యూల్ రాజ్, పి.కృపా రక్షణ్, టెంట్ హౌస్ దాస్, యం.నెమలి గుండం, జె.యెహెూన్ రాజ్, సిహెచ్. రాబర్ట్, బి.కృష్ణ, యం.యేసు రత్నం, జి.ఓబుల్, యం.సునీల్, ఎం.సురేష్, ఎం.శ్రీకాంత్, పల్లె ప్రతాప్, జి.సంగీతరావు, యస్.వరప్రసాద్, పి.రాజశేఖర్, జె.అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగండ్లలో పాసు పుస్తకాల పంపిణీ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్ం మండల పరిధిలోని నల్లగండ్ల గ్రామంలో పట్టాదారు పాసు పుసకాల పంపిణీ కార్యక్రమం బుధవారం తాసిల్దార్ షేక్ నాగుల్ మీరా అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మనభూమి మన హక్కు రాజముద్రతో కూడిన పాసుపుస్తకాల పంపిణీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ఈ అవకాశాన్ని మండలంలోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య కనిగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు బలసాని కోటయ్య, సింగిల్ డైరెక్టర్ వేసపోగు రాజేష్, సుమిత్ర తిరుపతి రెడ్డి, రైతులు పాల్గొన్నారు.